



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 265 | ది. 30-12-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 265 | Date : 30-12-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## అన్ని దేవాలయాల్లో శ్రీవారి సేవకులు తరహా విధానం

- రెవెన్యూ సేవలు సులభంగా అందాలి... సర్వేలో తప్పిదాలు దొర్లకూడదు
- మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ-వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి
- ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై జరిపిన సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు శ్రీవారి సేవకుల తరహా విధానాన్ని అవలంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవదాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు, వైద్యారోగ్యం, రవాణా, అగ్నిమాపక, దేవదాయ సహా పలు శాఖల పనితీరుపై చర్చించారు. క్షేత్ర స్థాయిలో ఆయా శాఖల పనితీరు ఏ విధంగా ఉందనే అంశంపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల్లో స్థానికంగా వాలంటీర్లను నియమించుకోవాలి. శ్రీవారి సేవకుల తరహాలోనే అన్ని దేవాలయాల్లో సేవలు చేసే వారిని గుర్తించాలి. వారి జాబితాను సిద్ధం చేయాలి... వారి సేవలను వినియోగించుకోవాలి. భగవంతుని సేవ చేసేందుకు చాలా మంది భక్తులు ముందుకు వస్తారు. ఇలా ముందుకు వచ్చిన వారిని ప్రోత్సహించండి. శ్రీశైలంలోనూ ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నారు. అదే విధంగా పీహెచ్సీలు, అర్బన్ పీహెచ్సీ, సీహెచ్సీలు మొదలుకుని జిల్లా ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి. పరిశుభ్రతతో ఉండాలి. కలెక్టర్లు రెగ్యులర్ అంశాలపై ఫోకస్ చేస్తూనే... కీలకమైన శాఖలు, విభాగాలపై మరింత శ్రద్ధ పెట్టాలి. ప్రజలు నిత్యం సందర్శించే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వాస్పత్రుల్లో క్షేత్ర స్థాయి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఉండాలి. రోగాల బారిన పడి వచ్చే వారికి మంచి సేవలు అందించాలి. డాక్టర్లు అందరూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. సర్వేలు చేపట్టే విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగకూడదు. సర్వే చేయించుకునే వారు ఇబ్బందులు పడకూడదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ యంత్రాంగం పని చేయాలి. రెవెన్యూ శాఖకు కొన్ని విషయాల్లో ఉన్న చెడ్డ పేరు తొలగించుకునేలా చేయాలి. **ధాన్యం కొనుగోళ్లలో ఫిర్యాదులు రాకూడదు..** భూసార పరీక్షలు నిర్వహించాలి. పరీక్షల అనంతరం మట్టిలో పోషక విలువలు ఏ మేరకు ఉన్నాయి... ఆ మట్టి ఎంత సారవంతంగా ఉందనే విషయాన్ని గుర్తించాలి. ఎరువుల వినియోగం వల్ల భూసారం తగ్గినా... కలుషితమైనా సమాచారాన్ని రైతులు అందరికీ తెలియజేయాలి. తక్కువ యూరియా వినియోగించుకున్నా... పంటలు ఎలా పండుతాయో వివరించాలి. ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే.. ఎలాంటి ఉత్పత్తులు పండించాలో రైతులకు అవగాహన కల్పించాలి. మెరుగైన ప్రజారోగ్యం కోసం వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి. క్షేత్ర స్థాయిలో ఉండే ఆర్ఎస్కే-పీహెచ్సీలు కలిసి పని చేయండి. దీనిపై వ్యవసాయ, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పూర్తి స్థాయి ఫోకస్ పెట్టాలి. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఫిర్యాదులు రాకుండా చూసుకోండి. ఎక్కడైనా మిల్లర్లు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నిస్తే... నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోండి. రవాణా శాఖ కూడా తన పనితీరును మరింత మెరుగు పరుచుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక శాఖ పనితీరు బాగుంది.. అభినందనలు. ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కొత్త ఏడాదిలో నూతనోత్తేజంతో పనిచేద్దాం

- సమష్టి భాగస్వామ్యంతో రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుకండి
- ఉద్యోగుల సమస్యలపై పూర్తి స్పష్టత ఉంది
- ఏపీ ఎన్‌జీజీవో నేతలతో, ఏపీ జెఏసి నేతలతో ముఖ్యమంత్రి





**అమరావతి,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** కొత్త ఏడాదిలో మరింత ఉత్సాహంతో నూతనుత్తేజంతో స్వర్ణాంధ్ర సాధన దిశగా పనిచేద్దామని.. సమష్టి భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీ ఎన్‌జీజీవో, ఏపీ జేఏసీ నేతలతో అన్నారు.సోమవారం ఏపీ ఎన్‌జీజీవో, ఏపీ జేఏసీ నేతలు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వ కంగా కలిసి సంఘ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో సంఘ క్యాలెండర్‌ను, డైరీ..2026 ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. జేఏసీ నేతలు అందరి ముందు ఎన్జీవో సంఘ నాయకుల ముందు డైరీను, క్యాలెండర్ ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షే మానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై పూర్తి అవగాహనతో పాటు స్పష్టమైన దృష్టి ఉందని, దశలవారీగా అన్ని అంశాలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేస్తూనే ఉద్యోగుల హక్కు లను కాపాడే దిశగా నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. క్రమ శిక్షణ, నిబద్ధతతో పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధిని వేగవంతం చేయడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర సమగ్రాభివృ ద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికాయుతమైన కృషికి ఉద్యోగ సంఘాల చొరవను జతచేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించ వచ్చని తెలిపారు.ఏపీ ఎన్‌జీజీవోస్ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ఎన్‌జీజీవోస్, ఏపీ జేఏసీ కీలకభాగస్వామ్యం అవుతుందని, ముఖ్యమంత్రి సారథ్యంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని, ఉద్యోగుల సమస్యలు, ఆకాంక్షలు కూడా నూతన సంవత్సరంలో నెరవేరుతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోగులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలను ముఖ్యమంత్రి దగ్గర ఏపీ జెఏసి చైర్మన్ విద్యాసాగర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విద్యాసాగర్ ఆధ్వర్యంలో కలిసిన రాష్ట్రంలోని ప్రముఖ ఉపాధ్యాయ సంఘాలు, ఏపీఎస్ఆర్టీసీ సంఘ, పెన్షనర్స్ సంఘ డైరీలోను క్యాలెండర్ను ఆవిష్కరించారు. గౌరవ ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఏపీ ఎన్‌జీజీవో జనరల్ సెక్రటరీ డీవీ రమణ, ఏపీ యూటీఎఫ్ ప్రెసిడెంట్ నక్కా వెంకటేశ్వర్లు, ఏపీ ఎస్టీయూ ప్రెసిడెంట్ ఎం.రఘునాథరెడ్డి, ఏపీ టీచర్స్ ఫెడరేషన్ (257) ప్రెసిడెంట్ జి.హృదయరాజు, ఏపీ టీచర్స్ ఫెడరేషన్ (1938) ప్రెసిడెంట్ సీహెచ్ మంజుల, ఏపీపీటీడీ (ఎన్ఎంయూ అసోసియేషన్) ప్రెసిడెంట్ వై.శ్రీనివాస్, ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వెంకటేశ్వర్లు, ఏపీ సీపీఎస్ ప్రెసిడెంట్ కె.సతీష్, ఏపీ గ్రామ వార్డు సచివాలయం ప్రెసిడెంట్ జానీ పాషా, ఏపీపీఏవో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్ఎస్ హరనాథ్, ఏపీ ఇరిగేషన్ ఎన్‌జీవోస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీహెచ్ శ్రీనివాసరావు, ఏపీ క్లాస్ 4 అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.చంద్రశేఖర్, ఏపీ వెటర్నరీ ఫెడరేషన్ బి.సేవా నాయక్, ఏపీ ఏఈవోఎస్ ప్రెసిడెంట్ వేణుమాధవ్, ఏపీ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్, ఏపీఆర్ఎస్ వో ప్రెసిడెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో జగన్ ను ఫాలో అయిన కేసీఆర్...!



**హైదరాబాద్,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ల మధ్య కొద్ది రోజులుగా మాటల యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటి నుంచి ఒక లెక్క ఇకపై ఒక లెక్క అని కేసీఆర్ చెప్పడంతో నేటి నుంచి జరుగుతున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని ప్రచారం జరిగింది.ఆ ప్రచారానికి తగ్గట్లుగానే దాదాపు రెండేళ్ల తర్వాత కేసీఆర్ శాసన సభలో అడుగుపెట్టారు. అయితే, సమావేశాలు మొదలైన 10 నిమిషాలకే కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు.ఈ రోజు అసెంబ్లీలో కేసీఆర్ వర్సెస్ రేవంత్ రెడ్డి అన్న రీతిలో మాటల యుద్ధం ఉంటుందని అంతా భావించారు. కానీ, అనూహ్యంగా కేసీఆర్ అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకం పెట్టి సభ మొదలైన10 నిమిషాల తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు.అంతకుముందు, కేసీఆర్ కు రేవంత్ షేక్ హ్యాండ్ ఇచ్చి మర్యాదపూర్వకంగా పలకరించారని తెలుస్తోంది. కేసీఆర్ ఆరోగ్య, యోగక్షేమాలను రేవంత్ అడిగి తెలుసుకున్నారట.అంతకుముందు సభలో దివంగత మాజీ ఎమ్మెల్యేలు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, కొండా లక్ష్మా రెడ్డిలకు సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టారు. సభ్యులంతా వారికి సంతాపం తెలిపారు. సంతాప తీర్మానాలు అయిపోయిన వెంటనే కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోయారు.అయితే, రేపు లేదా ఈ శీతాకాల సమావేశాలు ముగిసేలోపు మరోసారి సభకు కేసీఆర్ వస్తారా? లేక డైరెక్ట్ గా వచ్చే ఏడాది బడ్జెట్ సమావేశాలకు హాజరవుతారా అన్న విషయంపై ఉత్కంఠ ఏర్పడింది. అయితే, అటెండెన్స్ కోసం మాత్రమే అసెంబ్లీకి వచ్చే ట్రెండ్ ను ఏపీ మాజీ సీఎం జగన్ స్టార్ట్ చేశారని, అదే రీతిలో జగన్ ను కేసీఆర్ ఫాలో అయ్యారని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

## ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.1 కోటి పరిహారం అందజేసిన సీఎం



**అమరావతి,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎక్సైజ్ శాఖ హెడ్ కానిస్టేబుల్ పిచ్చేశ్వర రావు కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం రూ.1 కోటి పరిహార చెక్కును అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం-స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మధ్య 2025 మార్చిలో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం అమలులో ఉన్న ఎస్‌బీఐ బీమా పథకం కింద ఈ పరిహారం మంజూరైంది. ఒప్పందం తర్వాత ఈ పథకం ద్వారా పరిహారం అందజేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి కారుణ్య నియామకం కల్పిస్తామని తెలిపారు. ఎక్సైజ్ శాఖను ప్రభుత్వం ఏర్పడిన తక్కువ సమయంలోనే పునఃవ్యవస్థీకరించి, సమర్థంగా ముందుకు నడిపించినందుకు ముఖ్యమంత్రికి ఎక్సైజ్ అధికారులు, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. శాఖ అభివృద్ధికి సహకరించిన ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్రకు, ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాలను అభినందించారు. ఎక్సైజ్ శాఖ అధికారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అందరూ నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ఎస్‌బీఐ ఎస్ జి ఎస్ పి సాలరీ ఖాతా ద్వారా ఇలాంటి విలువైన బీమా ప్రయోజనాలు కల్పించడం అభినందనీయమని ఉద్యోగ సంఘం నేతలు తెలిపారు. ఈ పథకం ద్వారా బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక భద్రత కలగడం ఎంతో ఉపశమనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కమిషనర్ చెరుకూరి శ్రీధర్, ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మతో పాటు ఎక్సైజ్ అధికారుల సంఘం నాయకులు బి. నరసింహులు, కె. కామేశ్వర రావు, ప్రభాకర్ రావు, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఎఫ్‌డిసి చైర్మన్‌గా పసుపులేటి వెంకటరమణ....!





**అమరావతి,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ సినిమా పరిశ్రమ అభివృద్ధి సంస్థ (ఎపిఎఫ్‌డిసి) నూతన చైర్మన్‌గా టాలీవుడ్ దర్శక, నిర్మాత పసుపులేటి వెంకటరమణ పేరు దాదాపుగా ఖరారైనట్లుగా సమాచారం.ఇప్పటికే ఈ పదవికోసం తెలుగు సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పోటీపడుతున్న విషయం తెలిసిందే.ఇప్పటికే ఎఎం రత్నం పేరును డిప్యూటీ సిఎం పవన్ ప్రకటించినా ఇంకా కార్యరూపం దాల్చలేదు. నిర్మాత కె.ఎస్.రామారావుతోపాటుగా కాట్రగడ్డ ప్రసాద్ ఈ పదవిని ఆశించారు.మాజీ ముఖ్యమంత్రి,టీడీపీ వ్యవస్థాపకులు డాక్టర్ నందమూరి తారకరామారావు శిష్యుడిగా పసుపులేటి వెంకటరమణ నాటి నుంచి నేటివరకూ కొనసాగుతున్నారు.1995లో ఎన్టీఆర్ బయోపిక్‌ను ఆయన రూపొందించి ఆయనతోనే ఆవిష్కరింపజేశారు. ఆ తర్వాత 1999లో చంద్రబాబునాయుడు బయోపిక్‌ను ఆయన రాసి చంద్రబాబు చేతులమీదుగానే ఆవిష్కరింప జేశారు.2000 నుంచి ఏటేటా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలను జరుపుతూ వస్తున్నారు. 2014-15లో చంద్రబాబు పుట్టి 50 ఏళ్లు పూర్తయిన సందర్భం గా స్వర్ణోత్సవ వేడుకలను వివిధ నాటక పరిషత్ ల ద్వారా నిర్వహించారు. వజ్రోత్సవ వేడుకలను 2025 ఏప్రిల్ నుంచి ప్రారంభించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ వరకూ ఈ వేడుకలు జరగనున్నా యి. తెలంగాణాతో పోలిస్తే ఆంధ్రాలో సినిమా రంగం వెనుకబాటులో ఉంది.ఆంధ్రాను అగ్రగామి గా నిలిపేందుకు ఆంధ్రాకు చెందిన అగ్ర నిర్మాతలు, దర్శకులు, ఇతర సాంకేతిక నిపుణులంతా హైదరాబాద్ కేంద్రంగానే ఉంటున్నారు. ఇప్పుడు ఆంధ్రాలో సినీరంగానికి సేవలందించి, ఆంధ్రాలోనే సినిమా తీసే వారికి ఎఫ్‌డిసి ఇస్తే ఇక్కడ కూడా సినిమా రంగం విరాజిల్లుతుందనే భావనలో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉన్నారు.అందుకే ఎఫ్‌డిసి చైర్మన్ పదవిపై ఆయన ఆచీతూచీ వ్యవహరిస్తున్నారు.ఈ పోస్టు రేసులో అనూహ్యంగా ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన ప్రముఖ సినీనటుడు, నిర్మాత, దర్శకుడు పసుపులేటి వెంకటరమణ పేరు వినబడుతోంది. సంపూర్ణంగా ఆంధ్రాలోనే ఐదు సినిమాలు తీసిన నిర్మాతగా ఆయన పేర్గాంచారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపన జరిగిన నాటి నుంచి అభిమానిగా నాడు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు, మూడు దశాబ్ధాలుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అడుగుజాడల్లో నడుస్తున్న వ్యక్తిగా వెంకటరమణ గుర్తింపు పొందారు.అటు సినిమా, ఇటు నాటక రంగం ద్వారా ఆయన కళామతల్లి సేవలో నిరంతరం పునీతమవుతున్నారు. ఆంధ్రా, తెలంగాణాలో టాలీవుడ్‌తోపాటుగా దక్షిణాది రాష్ట్రాల్లోనూ, బాలీవుడ్‌లోనూ ఆయనకు మంచి ఇమేజ్ ఉంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని సినీరంగంపై ఆయనకు అపారమైన అవగాహన ఉంది. ఈ క్రమంలోనే గత కొన్నేళ్లుగా ఆయన ఎన్టీఆర్ జీవిత చరిత్రపై పలు నాటక ప్రదర్శలు ఇస్తూ వస్తున్నారు. అదే విధంగా చంద్రబాబునాయుడు చేసిన సేవలను కొనియాడుతూ పలు కళాపరిషత్‌లను ఆహ్వానించి దేశంలోని అనేక ప్రాంతాల్లో సుమారు 200కుపైగా నాటక ప్రదర్శనలు సొంత డబ్బులు రూ.35 కోట్లుపైబడి ఖర్చుచేసి నిర్వహించారు. సినీరంగంలో కూడా సరికొత్త కథలతో సినిమాలను తెరకెక్కిస్తూ టాలీవుడ్‌లో తనకంటూ ఓ గుర్తింపును పొందారు.ఈ క్రమంలో పసుపులేటి వెంకటరమణ కు ఇస్తే తెలుగు సినిమా పరిశ్రమలో కొంత వైవిధ్యంతోపాటుగా రాష్ట్రంలో తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందుతుందనే భావనలో సిఎం చంద్రబాబునాయుడు ఉన్నట్లుగా సమాచారం. ఈ మేరకు త్వరలోనే పసుపులేటి వెంకటరమణ ఎఫ్‌డిసి చైర్మన్ అయ్యే అవకాశాలు ఉన్నట్లుగా ఇండిస్ట్రీలో చర్చ జరుగుతోంది. పసుపులేటి వెంకటరమణకు పదవి కేటాయిస్తే సినిమా పరిశ్రమకు మంచి గుర్తింపు తీసుకురావటమే కాకుండా సినీరంగం మరింత బలోపేతం అవుతుందనే ఆలోచనలో కూడా చంద్రబాబు ఉన్నట్లుగా తెలిసింది.అదే విధంగా సినీరంగంలో ని వివిధ అనుబంధ రంగాలు, పర్యాటక రంగం, సినీ పరిశ్రమ గ్లోబల్‌స్థాయికి ఎదుగుతుందనే నమ్మకంతో ఉన్నట్లుగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఆంధ్రాలో గందరగోళంగా ఉన్న సినిమా పరిశ్రమ కూడా ఏకత్రాటిపైకి వచ్చే అవకాశాలు ఉన్నట్లుగా జోరుగా చర్చలు జరుగుతున్నాయి. దర్శకులు, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, సినీ కార్మికులు ఇలా అందరినీ సమన్వయం చేయగలిగిన సత్తా ఉన్న నాయకుడిగా పసుపులేటి వెంకటరమణకు గుర్తింపు ఉంది. ఎఫ్‌డిసి చైర్మన్ పదవిని కేటాయిస్తే ఆయన ఆ పదవికి న్యాయం చేస్తారనే అభిప్రాయం సినీ పరిశ్రమ నుంచి వ్యక్తమవుతోంది.

**మహారాజశ్రీ విజయవాడ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

ఐ.ఎ. నెంబర్ 496/2022 ఇన్ ఓ.ఎస్. నెంబర్ 1082/2018

బిట్వీన్ :

కాలేపల్లి విజయానంద శ్రీనివాస్, S/o. మురళికృష్ణ,
నివాసం : డోర్ నెం. 26-17-5, మున్నలూరి వారి వీధి, గాంధీ నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా. .... వాది

మరియు

1. శ్రీమతి మునగపాటి ఇందిర, W/o. (లేట్) నాగరాజు, నివాసం : డోర్ నెం. 33-26-134, చలమలవారి వీధి, కస్తూరి బాయి పేట, విజయవాడ.
2. శ్రీమతి కంద్రు శ్రీ లక్ష్మి సంధ్య, W/o. శ్యాంమ్ కుమార్, D/o. (లేట్) నాగరాజు, నివాసం : డోర్ నెం. 33-26-134, చలమలవారి వీధి, కస్తూరి బాయి పేట, విజయవాడ.
3. శ్రీమతి సంగిసెట్టి దీప్తి, W/o. గణేష్, D/o. (లేట్) నాగరాజు, నివాసం : ప్లాట్ నెం. 1302, రోడ్ నెం. 2, బంజారా హిల్స్, ఎం.ఓ.ఆర్. కెమిస్ట్ ప్రక్కన, హైదరాబాద్-500034, తెలంగాణ.
4. మునగపాటి భార్గవ రామ్, W/o. (లేట్) నాగరాజు, నివాసం : డోర్ నెం. 33-26-134, చలమలవారి వీధి, కస్తూరి బాయి పేట, విజయవాడ.
5. శ్రీమతి మునగపాటి సరస్వతి, W/o. (లేట్) రామారావు, నివాసం : ఫ్లాట్ నెం. B-1, శ్రీ అపార్ట్మెంట్స్ , షిరిడి సాయి నగర్, మేరీ స్టెల్లా కాలేజి దగ్గర, సాయి బాబా టెంపుల్, విజయవాడ-8.

.... ప్రతివాదులు

పై నెంబరు దావా మరియు ఐ.ఎ. నందు పైన తెలిపిన ప్రతివాదులకి దావా సమన్లు అందజేయు నిమిత్తం ది. 28-01-2026వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాదులు వాయిదా రోజు ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందు మూలముగా తెలియ చేయటమైనది.

**వాయిదా తేది : 28-01-2026**

(కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారము)

ఇట్లు

**కునుకు రాజశేఖర్**

వాది తరుపు అడ్వకేట్

గాంధీ నగర్, విజయవాడ-520003.

29-12-2025

**మహారాజశ్రీ విజయవాడ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

ఓ.ఎస్. నెంబర్ 1082/2018

బిట్వీన్ :

కాలేపల్లి విజయానంద శ్రీనివాస్, S/o. మురళికృష్ణ,
నివాసం : డోర్ నెం. 26-17-5, మున్నలూరి వారి వీధి, గాంధీ నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా. .... వాది

మరియు

1. శ్రీమతి మునగపాటి ఇందిర, W/o. (లేట్) నాగరాజు, నివాసం : డోర్ నెం. 33-26-134, చలమలవారి వీధి, కస్తూరి బాయి పేట, విజయవాడ.
2. శ్రీమతి కంద్రు శ్రీ లక్ష్మి సంధ్య, W/o. శ్యాంమ్ కుమార్, D/o. (లేట్) నాగరాజు, నివాసం : డోర్ నెం. 33-26-134, చలమలవారి వీధి, కస్తూరి బాయి పేట, విజయవాడ.
3. శ్రీమతి సంగిసెట్టి దీప్తి, W/o. గణేష్, D/o. (లేట్) నాగరాజు, నివాసం : ప్లాట్ నెం. 1302, రోడ్ నెం. 2, బంజారా హిల్స్, ఎం.ఓ.ఆర్. కెమిస్ట్ ప్రక్కన, హైదరాబాద్-500034, తెలంగాణ.
4. మునగపాటి భార్గవ రామ్, W/o. (లేట్) నాగరాజు, నివాసం : డోర్ నెం. 33-26-134, చలమలవారి వీధి, కస్తూరి బాయి పేట, విజయవాడ.
5. శ్రీమతి మునగపాటి సరస్వతి, W/o. (లేట్) రామారావు, నివాసం : ఫ్లాట్ నెం. B-1, శ్రీ అపార్ట్మెంట్స్ , షిరిడి సాయి నగర్, మేరీ స్టెల్లా కాలేజి దగ్గర, సాయి బాబా టెంపుల్, విజయవాడ-8.

.... ప్రతివాదులు

పై నెంబరు దావా నందు పైన తెలిపిన ప్రతివాదులకి దావా సమన్లు అందజేయు నిమిత్తం ది. 28-01-2026వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాదులు వాయిదా రోజు ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందు మూలముగా తెలియ చేయటమైనది.

**వాయిదా తేది : 28-01-2026**

(కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారము)

ఇట్లు

**కునుకు రాజశేఖర్**

వాది తరుపు అడ్వకేట్

గాంధీ నగర్, విజయవాడ-520003.

29-12-2025

# టిడిపి పార్లమెంటరీ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఉమ్మడిశెట్టి



**పెడన,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కమిటీలో ఉమ్మడిశెట్టి శ్రీరామమూర్తికి స్థానం దక్కింది. పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆయన నియమితుల య్యారు. గత కమిటీలు కూడా ఆయన ఈ పదవిని నిర్వహించారు. శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు జిల్లా అధ్యక్షులు వీరంకి గురుమూర్తి ఈ నియామకాన్ని జరిపారు. పెడన మండలం చెన్నూరు గ్రామానికి చెందిన శ్రీరామమూర్తి సీనియర్ టిడిపి నాయకుని గా పార్టీకి సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీకి పోటీ చేయాలనే ఆలోచన ఉందని అన్నారు. తనకు ఈ పదవి మరోసారి రావడానికి సహకరించిన వారందరికీ శ్రీరామమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు ఇండియన్ బ్యాంకు బ్రాంచి ప్రారంభం




**అమలాపురం,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** స్థానిక మోబెర్లిపేట నందు టయోటా కార్ల షోరూం ఎదురుగా ఇండియన్ బ్యాంకు బ్రాంచి ఈ నెల 30వ తేదీ మంగళవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభిస్తున్నట్లు ఇండియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ జి .మోతిలాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ బ్యాంకు జనరల్ మేనేజర్ ప్రవిష్ కుమార్ హైదరాబాదు నుండి మంగళవారం ఉదయం 10:30 గంటలకు వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ ఆర్ .మహేష్ కుమార్ కూడా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ కత్తుల రాజకు మార్ డిప్యూటీ జోనల్ మేనేజర్ కె వి.నరసింహ మూర్తి పాల్గొంటారని ఆయన ప్రకటనలో తెలిపారు.

# 2025 మెగా డీఎస్సీ ఉపాధ్యాయులకు వేతన సంరక్షణ కల్పించాలి

**-డాక్టర్ డి శ్రీను, రాష్ట్ర అధ్యక్షులు. డెమొక్రటిక్ పి ఆర్ టి యు ఏపీ**



**విజయవాడ,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం లో వివిధ స్థాయి కేడర్లలో వివిధ ఉద్యోగాల లో పనిచేసి ఉన్నత స్థాయి జీతభత్యాలు పొందుతూ స్థాయి జీతభత్యాలు పొందుతూ. మెగా డిఎస్సీ 2025 ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేతన సంరక్షణ కల్పించాలని డెమొక్రటిక్ పిఆర్టి యు ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు. డాక్టర్ డి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ లోని వివిధ పాఠశాల లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు డా. డి. శ్రీను ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా శాఖ ఉన్నతాధికారులు రాష్ట్ర వ్యాప్తంగా డిఎస్సి 2025 ద్వారా ఎస్జిటి మరియు స్కూల్ అసిస్టెంట్ గా ఎంపిక కాబడి ఆయా కేడర్ల మూల వేతనాల కంటే గతంలో ఎక్కువ మూల వేతనాలు పొందిన వారి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపి వేతన సంరక్షణ కు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ముళ్ళ చెట్లు తొలగింపు



**తిరువూరు,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం ఆంజనేయపురం గ్రామంలో గ్రామ సచివాలయం పంచాయతీ మోటార్లు మరియు ఎస్టి కాలనీలో రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన మొక్కలను ముళ్ళకంచెలను తీసి వేయిస్తున్న గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబరావు, పంచాయతీ కార్యదర్శి లావణ్య. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ గృహ సముదాయాల పరిసరాలను శుభ్రంగా ఉంచినట్లయితే సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయి అని ప్రజలకు తెలియజేసినారు

# మైలవరం డివిజన్ పరిధిలో 363 మెట్రిక్ టన్నుల యూరియ అందుబాటులో ఉంది -ఏడిఎ యమ్.శ్రీనివాసరావు

**మైలవరం,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** మైలవరం డివిజన్ పరిధిలో మైలవరం, జి.కొండూరు,ఇబ్రహీంపట్నం మండలాల్లో 363 మెట్రిక్ టన్నుల యూరియ అందుబాటులో ఉందని మైలవరం సహాయ వ్యవ సాయ సంచాలకులు యమ్. శ్రీనివాసరావు సోమవారం ప్రకటనలో తెలిపారు.మైలవరం మండలంలోని ప్రైవేట్ ఎరువుల షాపుల్లో 44 మెట్రిక్ టన్నులు,మన గ్రోమోర్ లో 48 మెట్రిక్ టన్నులు, సోసైటీ ల్లో 86 మెట్రిక్ టన్నులు జి.కొండూరు మండలంలోని ప్రైవేట్ ఎరువుల షాపుల్లో 19 మెట్రిక్ టన్నులు, మన గ్రోమోర్ లో 40 మెట్రిక్ టన్నులు, సోసైటీ ల్లో 88 మెట్రిక్ టన్నులు అలాగే ఇబ్రహీంపట్నం సోసైటీ ల్లో 38 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకానికి సిద్ధంగా ఉందని ఏడిఎ వెల్లడించారు.రైతులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా అన్నప్రసాదానికిరూ. 74వేలు విరాళం



**అమలాపురం,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** అమలాపురం శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ముక్కోటి ఏకాదశి సందర్భంగా అమలాపురం వెండి బంగారు, డైమండ్ వర్తక సంఘం ముక్కోటి ఏకాదశి సందర్భంగా అన్న ప్రసాదానికి రూ. 74 వేలు ఆలయ చైర్మన్ కంచిపల్లి సత్యనారాయణ (అ బ్బులు)కి విరాళం అందించిన గోల్డు మార్కెట్ అధ్యక్షులు ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి, సెక్రటరీ యర్రంశెట్టినారాయణమూర్తి రేకపల్లి సూరిబాబు,చాంబర్ అధ్యక్షుడు బోణం సత్యవరప్రసాద్, చింతలపూడి సత్తిబాబు, వాసిరెడ్డి ఈసు,ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అడ్ హక్ కమిటీలోకి గుర్తింపు సంఘాలకు స్థానం ఇవ్వాలి

## - ప్రెస్ క్లబ్ లో యధావిధి కార్యక్రమాలకు కలెక్టర్ అనుమతి



**అనంతపురం,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వంతో గుర్తింపు పొందిన జర్నలిస్ట్ సంఘాలకు ప్రెస్ క్లబ్ అడ్ హక్ కమిటీలో స్థానం కల్పించాలని గుర్తింపు పొందిన జర్నలిస్ట్ సంఘాలు సోమ వారం జిల్లా కలెక్టర్ ను కలిశాయి. ప్రెస్ క్లబ్లో నిర్మాణాలను నిలిపి వేసే విధంగా మీరు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తామని, అదే సందర్భంలో ప్రెస్ క్లబ్లో గతం నుంచి జరుగుతున్న కార్యకలాపాలకు అనుమతినివ్వాలని వారు కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ లో జరిగే కార్యకలాపాలకు తాము అడ్డంకి కాదని కలెక్టర్ వారికి స్పష్టం చేశారు. వాటిని యధావిధిగా జరుపుకోవచ్చని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్కు యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. గుర్తింపు పొందిన జర్నలిస్టు సంఘాలను ప్రెస్ క్లబ్ అడ్ హాక్ కమిటీలోకి తీసుకునే విధంగా ఆదేశాల ఇవ్వాలని వారు జిల్లా కలెక్టర్ ను కోరారు. దీనికి సంబంధించి డిసిఓ ను కలవాలని సూచిస్తూ, డిసిఓకు సిఫారసు చేశారు. ఆ తర్వాత డిసిఓను కలిసిన యూనియన్ నాయకులు ప్రెస్ క్లబ్ వ్యవహారాలను వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదు అంటూ వచ్చిన సమాచారం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాంటి కార్యక్రమాలు ఏవి ప్రెస్ క్లబ్ చరిత్రలో జరగలేదని యూనియన్ నేతలు డీసీఓకు వివరించారు. ప్రెస్ క్లబ్ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకాలు లేవని, రోజు జరిగే వ్యవహారాలు యధావిధిగా జరుపుకోవచ్చని డి సి ఓ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు. , జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి, బి మంజునాథ్ ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ( ఏపీ ఎం ఎఫ్) మల్లికార్జున్ రావు స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్ ఆఫ్ ఏపీ.సిని యా ర్ జర్నలిస్ట్ సి. రవికుమార్ వివిధ జర్నలిస్టుల సంఘం నాయకులు కలెక్టర్ కలిసిన వాళ్ళు ఉన్నారు

# ఐక్యతతోనే విస్సన్నపేట మండలం టిడిపి కంచు కోటగా మారింది

● తిరువూరు నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ● ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు





**విస్సన్నపేట,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** 20 24 ఎన్నికలు ఒక లెక్క అంతకుముందు వేరే లెక్కగా విసన్నపేట మండలం టిడిపి ఉండేదని అసెంబ్లీ ఎన్నికల నాటికి సమిష్టి ఆలోచనలతో కలిసికట్టుగా పనిచేయడంతో ఘనవిజయాన్ని విసన్నపేట మండలంలో ఓటరు దేవుళ్ళు అందించారని ఎన్ఆర్ఐ గిరిబాబు అన్నారు. రాబోయే గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలలో గతాన్ని మించి మెజార్టీ సాధించేందుకు ఒకే బాట ఒకే మాట గా కలిసినడుద్దామని ఆయన తెలియజేశారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్యన ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారంలో ముందడుగు వేసినప్పుడే విజయ ఫలాలు అందుతాయి అన్నారు. విద్య వైద్య రంగాలతో పాటు దేవాలయాలు మసీదులు వ్యవసాయ పొలాలు, చర్చిల రహదారుల నిర్మాణం 40 లక్షలకు పైగా సొంత నిధులను తాను వితరణ లక్ష్యంగా అందించానంటే తెలుగుదేశం పార్టీపై తనకున్న అభిమానిమేనని టిడిపి రథసారథి నారా చంద్రబాబు నాయుడు మరో 30 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా జనరంజక పాలన అందించాలని కోరుకుంటున్నాను అన్నారు.

# గీతా గోవిందం సేవాసమితి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం







**తిరుపతి,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** గీతా గోవిందం సేవా సమితి ట్రస్టు తిరుపతి వారి ఆధ్వర్యంలో డి.ఎం.పురం. శ్రీకృష్ణలయ భజన మందిరం పక్కన ఉన్న మైదానంలో జిజియస్ లో జీవిత సభ్యులు అయి న భీమారావు పర్యవేక్షణలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రెసిడెంట్ బాల గురప్ప మాట్లాడుతూ, కుల, మతాలకు అతీతంగా గీతా గోవిందం సేవా సమితి ద్వారా మొట్టమొదటి సారిగా ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. మొదటిసారి ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరం లో వివిధ జబ్బు లతో బాధపడుతున్న ప్రజలు, ఉత్సాహంగా అత్యధిక సంఖ్య(236 మం ది) లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 10 మంది వైద్య నిపుణులు డాక్టర్. శ్రీధర్, డాక్టర్ సృజన్, డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ రమ్య, డాక్టర్ రాజారామ్, డాక్టర్ యశ్వంత్, డాక్టర్ గీతా సౌజన్య, డాక్టర్ చంద్రిక లు తమ సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, వివిధ నైపుణ్యాలకు సంబంధిం చిన కన్ను, కీళ్ల నొప్పులు, శ్వాసకోశ వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు నరాలు మరియు జ్వరం, క్షయలకు సంబంధించిన వ్యాధులు, చిన్న పిల్లల సంబంధించిన జబ్బు జబ్బులకు సంబంధించిన రోగుల్ని పరీక్షించి ఉచితముగా మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ఈ శిబిరానికి మూడు పంచాయతీల( దాసరిగుంట, సురేంద్రనగరం, ద్వారకానగరం, దేరాకండ్రిగా, డి.ఎం.పురం, కరవాటి కండ్రిగా, మిట్టక ండ్రిగా, మూల కండ్రిగ, కె.ఎం.పురం, గొల్ల కండ్రిగ) నుండి వివిధ రకాల జబ్బులకు సంబంధించిన ప్రజలు అత్యధికంగా 236 మంది పాల్గొన్నారు.పై కార్యక్రమానికి దాతలు నరేంద్రబాబు, జి.భీమారావు, ఎ.ఉమాపతి, మోహన్, ఉమాదేవి, కె.గుణశేఖర్,సి. మునీంద్రన్, బి. దామోదర్ రావు మరియు స్థానికంగా ఉన్న వెంకట్ ముని సహకరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బాల గురప్ప, ఫౌండర్ ప్రెసిడెంట్ దామోదర్ రావు, కార్యదర్శి కాకులూరు గుణశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మ-నీంద్రన్, ట్రెజరర్ బి మధుసూదన్, ఉమాపతి, శ్యాంబాబు, బట్టా భాస్కర్, బడి ప్రసన్న, ఉమాదేవి, హరిక్రిష్ణ, శ్రీనివాసులు ప్రొఫెసర్, సుబ్రహ్మణ్యం, హేమంత్ కుమార్, జె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**పొద్దుటూరు, డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ప్రొద్దుటూరు శాఖ వారు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆఫీసునందు జరిగినది. ఈ కార్యక్రమమునకు బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు, కోశాధికారి సంటయ్య , సెక్రెటరీ దేవేంద్రుడు , పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు కార్యవర్గ సభ్యులు విశేషంగా పాల్గొన్నారు, వేల్పుల భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని నిలుపుకుండా ప్రతి సంవత్సరం లాగానే టెన్త్ క్లాసు ఇంటర్మీడియట్ గవర్నమెంట్ స్కూల్స్ కాలేజీలో చదివే విద్యార్థులకు టౌన్ ఫస్ట్ సెకండ్ వచ్చిన విద్యార్థులకు ఇంతకు మునుపు మాదిరి ప్రతిభ అవార్డులను ఇవ్వాలని కోరారు. శ్రీనివాసులు యాదవ్ ఈ కార్యక్రమతో పాటు స్పోర్ట్స్ లో విశేషంగా రాణించేటువంటివారికి కూడాఇస్తేబాగుంటుందనితెలిపారు జ్యోతిబాయ్ పూలే పేరు మీద ప్రత్యేక అవార్డును కూడా ఇస్తే బాగుంటుందని బొర్రా చెప్పారు, కొత్తపల్లి శీను ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్యతను స్వీకరించారు. సంఘటి రవీంద్ర రాజు యాదవ్ మాట్లాడుతూ ప్రతిభకు పట్టాభిషేకం అనే కార్యక్రమం బీసీ ప్రజా చైతన్య సమాఖ్యకు ఆత్మ లాంటిది కాబట్టి ఆత్మ లేనిదే మనిషికి జీవం ఉండదు. ఎలాగో, బీసీ ప్రజా చైతన్య సమాఖ్య కు ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమం అలాంటిదిగా భావించి ఖర్చుల విషయమును బొర్రా రామాంజనేయులు స్వీకరించి ప్రతి సంవత్సరం లాగానే ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించాలని కోరారు.తనికంటిజువేలర్ శ్రీనివాస్ పేదవిద్యార్థులకు దరిదాపు 30 మంది వరకు(లక్షరూపాయలు )స్కాలర్స్ షిప్స్ ఇచ్చేదానికి తన సమ్మతిని కరథాలాధ్వనాల మధ్య తెలియచెసారు.

# జనసేనలో చేరికలు




**గుడివాడ,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** ఆదివారం ఉదయం జనసేన గుడివాడ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో టిడ్కో కాలనీ నుండి సుధాబత్తుల వెంకటేష్ తరపున జనసేన పార్టీలో భారీగా నూతన చేరికలు జరిగాయి. సిహెచ్. భరత్ కుమార్, ఎండి. బాబు, సాయి, నాగరాజు, రవి కుమార్ తదితరులు జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, వై శ్రీనివాస రావు, షేక్ మీరా షరీఫ్, గుండు వెంకట్రావు, కోసూరి ఆంజనేయులు, సుంకర వెంకట్, గునుకుల వినోద్, ఇమ్మిడిశెట్టి భాను, నీల సాయి కృష్ణ, గుడివాడ విశ్వేశ్వరరావు మరియు వీరమహిళలు కళ్యాణి, శిరీష, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మంటపం లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఏలూరు వసుంధర బ్లడ్ సెంటర్ నిర్వాహకులు దాటలనుండి రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొనకళ్ళ రాజశేఖర్, ట్రజరర్ లింగమల్లు రూపాశంకర్, సెక్రెటరీ గార్లపాటి కాళీ వరప్రసాద్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పైడి సుధాకర్, తవ్వా పూర్ణచంద్రరావు, కపిలవాయి భగవతి, చలువాది రాజ్యలక్ష్మి, చామర్తి రాంబాబు, చామర్తి లోక్ నాథ్, నారికమిల్లి వరప్రసాద్, బొమ్మిశెట్టి రామారావు,అయితా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన దాతలకు ప్రశంసా పత్రాలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# బ్లాక్ బెల్ట్ టెస్ట్ లో శ్రీ శ్రీ హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ



**జి.కొండూరు,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** విజయవాడ, సింగ్ నగర్ లో " కియో-జపాన్-షోటో కాన్ కరాటే ఇండియా" వారి ఆధ్వర్యం లో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ టెస్ట్ లో శ్రీ శ్రీ హైస్కూల్ విద్యార్థిని గొర్రె రమ్యశ్రీ అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది.ఆడపిల్లలు తమ స్వీయ రక్షణకు ఇలాంటి నైపుణ్యాలు ఎంతో దోహద పడతాయని కరాటే కోచ్ పి.మురళి వెల్లడించా రు. శ్రీ శ్రీ హైస్కూల్ డైరెక్టర్ కొల్లు కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు.కరాటే బ్లాక్ బెల్ట్ టెస్ట్ లో ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచిన గొర్రె రమ్యశ్రీ ని కిరణ్ ప్రత్యేకంగా అభినందించా రు.అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి , ఉపాధ్యాయులతో కలిసి రమ్యశ్రీ ని ఘనంగా సత్కరించారు.

# శిధిలావస్థల ప్రభుత్వ భవనాలు



**తిరువూరు,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణం కోట్ల రూపాయలు విలువ కలిగిన ప్రభుత్వ భవనాలుగతంలో ఎంత వైభవంగా ఒక వెలుగు వెలిగాయి ఇప్పుడు వాటి ఆలనా పాలన పట్టించుకునే ప్రభుత్వ అధికారులు లేకపోవడంతో ఎంత విలువ కలిగిన ప్రభుత్వ భవనాలు శిధిలావస్థకు చేరి దర్శనమిస్తున్నాయి ప్రభుత్వ ఆస్తులు ప్రభుత్వం పట్టించుకోకపోతే ఎలా అని ప్రజలు విమర్శిస్తున్నారు గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ఉన్న పంచాయతీ రాజు గెస్ట్ హౌస్ స్థలంలో ప్రభుత్వం చొరవ తీసుకుని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి అద్దెలకు ఇస్తే పంచాయతీరాజ్ శాఖకు ఆదాయం పెరుగుతుందని బహిరంగంగా ప్రజలు చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా ఆయా శాఖ అధికారులు పాడైపోయిన భవనాలను పునర్మించాలని ప్రభుత్వాన్ని వేదిక పంపి పునర్దించేలా అధికారుల చర్యలు చేపట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు

# గోపికా గీతం

**(తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**పాశురాం - 14**



"ఉజ్జల్ పుళైక్కడై తోట్టత్తు వావియుల్
శెజ్జళునీర్ వాయ్ నెగిలి న్దాంబల్ వాయ్ కూంబినకాణ్
శెజ్జల్పొడిక్కూరై వెణ్ పల్ తవత్తవర్
తజ్జల్ తిరుక్కోయిల్ శజ్జిడువాన్ పోగిన్రార్
ఎజ్జలై మున్న మెళుప్పువాన్ వాయ్ పేశుమ్
నజ్జా యెలున్దిరాయ్ నాణాదాయ్ నావుడై యాయ్
శజ్జొడు శక్కర మేన్దుమ్ తడక్కైయన్
పజ్జయక్కణ్ణానై ప్పాడేలో రెమ్బావాయ్."

వివరణ: ఉదయించిన ఎర్ర కలువలు - మాట తప్పిన గోపిక

ఈ పాశురంలో గొల్లభామలు, మాటకారి అయిన ఒక గోపికను నిద్ర లేపుతున్నారు. గతంలో "అందరికంటే ముందు నేనే లేచి మిమ్మల్ని నిద్రలేపుతాను" అని ప్రగల్భాలు పలికిన ఆమె, ఇప్పుడు ఇంకా నిద్రపోతుండటాన్ని చూసి, మిగిలిన గోపికలు ఆమెను ప్రేమగా ఎత్తిపొడుస్తూ (నిందిస్తూ) లేపుతున్నారు.

**1. పెరటిలోని ప్రకృతి దృశ్యం:** "ఓ యదువంశపు కోమలీ! తెల్లవారింది అనడానికి సాక్ష్యాలు చూడు. నీ ఇంటి పెరటిలోని బావిలో (వావియుల్) ఎర్ర కలువలు (శెంగళునీర్) అందంగా వికసించాయి. రాత్రి వికసించిన నల్ల కలువలు (ఆంబల్) సూర్యోదయం కాగానే ముడుచుకుపోయాయి. ప్రకృతిలో ఇంత మార్పు వచ్చినా నీకు మెలకువ రాలేదా?"

**2. దేవాలయానికి వెళ్తున్న మునులు:** "ఎర్రని మట్టి రంగు (కాషాయ) వస్త్రాలు ధరించిన మునులు, యోగులు... తమ తెల్లని దంతాలు (వెణ్ పల్) కనిపించేలా చిరునవ్వు చిందిస్తూ, ఆ భగవంతుని నామాన్ని ఉచ్చరిస్తూ దేవాలయాలకు వెళ్తున్నారు. గుడి తలుపులు తెరిచి శంఖం పూరించడానికి (శంగిడువాన్) సిద్ధమయ్యారు."

**3. మాట తప్పిన చతురత:** "మా అందరికంటే ముందే లేచి, మమ్మల్ని లేపుతానని గొప్పలు చెప్పావే (వాయ్ పేశుమ్)! ఇప్పుడు మమ్మల్ని నీ వాకిట నిలబెట్టడానికి నీకు సిగ్గుగా లేదా (నాణాదాయ్)? మాటలతో మాయ చేయగల ఓ జాణ (నావుడైయాయ్)! ఇక నీ వాక్చాతుర్యం కట్టిపెట్టి నిద్రలే."

**4. పంకజాక్షుని సేవ:** "శంఖు చక్రాలను తన విశాలమైన చేతులతో (తడక్కైయన్) ధరించిన ఆజానుబాహుడు, తామర రేకుల వంటి కన్నులు కలిగిన ఆ పద్మనాభుని (పంకయక్కణ్ణానై) కీర్తించడానికి రా. మనమందరం కలిసి పాడితేనే ఆ స్వామి సంతోషిస్తాడు."

సందేశం - వాగ్దాన పాలన

ఈ పాశురం మనకు భక్తిలోని నిజాయితీని గుర్తుచేస్తుంది.

ప్రకృతి సూచనలు: భగవంతుని ఆరాధనకు ప్రకృతిలోని ప్రతి మార్పు (పువ్వులు వికసించడం, పక్షుల కూతలు) ఒక ఆహ్వానం వంటిది.

మాట నిలబెట్టుకోవడం: భగవంతుని విషయంలో లేదా భక్తుల విషయంలో ఇచ్చిన మాటను తప్పకూడదు. అలసత్వం వల్ల మాట తప్పడం భక్తికి ఆటంకం.

లక్ష్యశుద్ధి: శంఖు చక్రధారుడైన విష్ణువును స్తుతించడమే మన నోటికి సార్థకత. ఆ వాక్శుద్ధిని సద్వినియోగం చేసుకోవాలి.

**పిలుపు:** "ఓ గోపికలారా! మాటలతో కాలయాపన చేయవద్దు. నిద్రను, బద్ధకాన్ని వదిలి రండి. మనమందరం కలిసి ఆ పంకజాక్షుని స్తుతిస్తూ, ఈ ధనుర్మాస వ్రతాన్ని జయప్రదం చేద్దాం. ఆత్మీయ ఆనందాన్ని పొందుదాం!"

// ఆండాళ్ తిరువడిగలే శరణం//

**-రచయిత: వై.ఎస్. యాదవ్, చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## సందర్శకులను ఆకట్టుకున్న హస్తకళ ఉత్పత్తులు, సాంస్కృతిక కార్యక్రమాలు







**శేరిలింగంపల్లి,డిసెంబర్ 29 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళ సందర్భంగాఏర్పాటుచేసిన హస్తకళ ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి సాంస్క ృతిక కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఈనాటి సాంస్క ృతిక కార్యక్రమంలో భాగంగా సాయంత్రం శివ స్వరూప్ వాయిలిన్ కచేరి,యూఎస్ నుండి విచ్చేసిన శ్వేతా రవిశంకర్ భరతనాట్య ప్రదర్శన,ఆర్తి శంకర్ కథక్ న ృత్య ప్రదర్శన ఆలరించింది.సౌత్ జోనే కల్చరల్ సెంటర్ తంజావూర్ వారు పంపించిన ఒరిస్సా నుండి విచ్చేసిన సంబల్పూరి న ృత్య కళాకారులు శశాంక్ శర్మ బ ృంద ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది.

## ఉత్తర ద్వార దర్శనానికి సర్వం సిద్ధం



**విస్సన్నపేట డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** స్థానిక మండలంలోని శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామివారి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనానికి సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ ధర్మకర్త గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు మీడియా సమావేశంలో తెలియజేశారు. వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో వేద పండితులచే వేద మంత్రాలు మంగళ వాయిద్యాల మధ్య శాస్త్రోక్తంగా హెూమ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉత్తర ద్వారా వైకుంఠనాథుని దర్శనం తో పూజా కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 29(వార్తాప్రభ)**బాపులపాడు జడ్పీహెచ్ స్కూల్ నందు వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ అధ్యక్షుడు లయన్ పంచకర్ల రమేష్ చక్రవర్తి పి ఎం జె ఎఫ్ మద్దతుతో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 310 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 16 మంది విద్యార్థులకు కంటి చూపు సమస్య ఉన్నట్లు గుర్తించారు. వారికి ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచకర్ల ప్రశాంతి, పంచకర్ల జ్యోష్మిత, కోశాధికారి లయన్ అక్కినేని రాఘవేంద్రరావు, లయన్ నందిగం వెంకటేశ్వరరావు, లయన్ కలపాల రంగారావు, లయన్ చలసాని వెంకటేశ్వరరావు, లయన్ మత్తి సాంబశివరావు, లయన్ రత్న శేఖర్, లయన్ బోయపాటి పూర్ణపూర్ణంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## అనుముల్ లంక పంప్ హౌస్ లో మోటార్ల మరమ్మతులు చేపట్టండి

**ఎంపి కేశినేని శివనాథ్( చిన్ని) ని వినగడప రైతులతో కలిసిన ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని**



**జి.కొండూరు :డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** అనుముల్ లంక పంప్ హౌస్ లో పైపులైన్, మోటార్ల కు మరమ్మతులు చేపట్టి ఆ ప్రాంత రైతులకు సాగునీటి సమస్యను తొలగిం చడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్( చిన్ని) ని కోరినట్లు ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం వినగడప గ్రామ రైతులతో కలిసి సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశామన్నా రు.రబీ సీజన్ కు ఈ పంప్ హౌస్ లే ఆధారమనీ, సాధ్యమైనంత త్వర గా పైపులైన్, మోటార్ల కు మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి చేయగా వెంటనే ఎంపీ కేశినేని చిన్ని సానుకూలంగా స్పందించారన్నారు.ఈ కార్యక్రమంలో గంపలగూడెం మండలం టీడీపీ అధ్యక్షులు మానికొండ రామక ృష్ణ, ఎన్టీఆర్ జిల్లా రైతు అధ్యక్షులు మాచినేని రాజేశ్వరరావు, వినగడప నీటి సంఘం అధ్యక్షులు, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం శివార్లలో 'మిస్టరీ' సెట్..

● అధికారులకే తెలియని భారీ నిర్మాణం! ● అడిగితే అక్కడ ఉన్నవారు వెటకార సమాధానం





**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం మున్సిపల్ కమిషనరేట్ పరిధిలోని సుజాతనగర్ సమీపంలో వెలుస్తున్న ఒక భారీ నిర్మాణం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది. ఖమ్మం కొత్తగూడెం ప్రధాన రహదారి పక్కనే, అందరి కళ్ల ముందే గత కొద్ది రోజులుగా పనులు జరుగుతున్న అసలు అక్కడ ఏం నిర్మిస్తున్నారు? ఎవరు నిర్మిస్తున్నారు? అనే ప్రశ్నలకు మాత్రం సమాధానం దొరకడం లేదు.

**ఎగ్జిబిషన్ తరహాలో భారీ ఏర్పాట్లు** ప్రధాన రహదారి పక్కన సుమారు నెల రోజులుగా ఒక భారీ సెట్ నిర్మాణం జరుగుతోంది. చూస్తుంటే అది ఒక పెద్ద ఎగ్జిబిషన్ లేదా సినిమా సెట్టింగ్‌ను తలపిస్తోంది. రాత్రిపగలు తేడా లేకుండా పనులు జరుగుతున్నప్పటికీ, ఆ లోపలికి వెళ్లడానికి ఎవరికీ అనుమతి లేదు. కుతూహలంతో విషయం తెలుసుకోవడానికి వెళ్తున్న స్థానికులకు నిర్వాహకులు పొంతన లేని సమాధానాలు చెబుతూ పంపించేస్తున్నారు. అంతా గుట్టుచప్పుడు కాకుండా సాగుతుండటంతో అసలు అక్కడ జరిగేది ఏంటనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**గాలికి వదిలేసిన భద్రతా ప్రమాణాలు** ఈ నిర్మాణ పనుల్లో పదుల సంఖ్యలో కార్మికులు పాల్గొంటున్నారు. భారీ క్రేన్లు, ఇనుప పైపులతో ఎత్తైన నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ, కార్మికుల భద్రత విషయంలో నిర్వాహకులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎటువంటి సేఫ్టీ బెల్టులు, హెల్మెట్లు లేకుండానే కార్మికులు ప్రాణాలకు తెగించి పనులు చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులెవరనే ప్రశ్న తలెత్తుతోంది.

**అధికారుల 'మాకు తెలియదు' అనే సమాధానం!**

వార్తల్లో నిలుస్తున్న ఈ నిర్మాణంపై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా, తమకు అటువంటి సమాచారం ఏదీ లేదని పొడిపొడిగా సమాధానం ఇస్తున్నారు. ?నిర్మాణానికి సంబంధించిన అనుమతులు తీసుకున్నారా?వాణిజ్య పరమైన అవసరాల కోసమా లేక ప్రైవేట్ కార్యక్రమమా?అంత భారీ సెట్ వేస్తున్నా అధికారులకు ముందస్తు సమాచారం ఎందుకు లేదు?ఈ ప్రశ్నలపై అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం విస్మయానికి గురిచేస్తోంది.దర్యాప్తు చేయాలని స్థానికుల డిమాండ్?నివాస ప్రాంతాలకు చేరువలో, ప్రధాన రహదారి పక్కనే జరుగుతున్న ఈ రహస్య నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ఆ నిర్మాణ వివరాలను బహిర్గతం చేయాలని, భద్రతా ప్రమాణాలను పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## దైవ యాత్రలే ముక్తిఫలానికి సత్ప్రవర్తనకు రాజ మార్గాలు.

**పల్లి కట్టు శబరిమలక్కు... కళ్ళుం ముల్లుం కాలికి మెట్టై. డిఎస్ఎస్ అధ్యక్షుడు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు.**



**జవహర్ నగర్ డిసెంబర్ 29: (వార్తా ప్రభ)**దైవ యాత్రలే భక్తికి, ముక్తి ఫలానికి, సత్ప్రవర్తనకు రాజ మార్గాలని, ప్రతి ఒక్కరూ దైవభక్తిని కగి ఉండాలని తద్వారా సమాజంలో మంచి మార్గాలతో ప్రేమతో ఇతరుల మన్నన పొందుతారని డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ స్వామి తన శబరిమల యాత్ర సందర్భంగా డిఎస్ఎస్ అధ్యక్షుడు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు తదితరులు సోమవారం శ్రీకాంత్ స్వామి శబరిమల దైవ యాత్ర సందర్భంగా వీడ్కోలు పకి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మణికంఠుని కరుణాకటాలతో దీవెనలతో శ్రీకాంత్ దైవ యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని తద్వారా యాత్ర ఫలాలు జవహర్ నగర్ ప్రజలందరికీ దక్కేలా అయ్యప్ప ఆశీస్సులు ఇవ్వాలని కోరుకున్నారు. మణికంఠుని దివ్య ఆశీస్సులు, శబరీ గిరీసునీ దివ్య మహిమలతో యాత్ర దిగ్విజయంగా జరగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప , ఎరుమేలి వాసుడు మహిమగల మణికంఠ స్వామి శబరి యాత్ర సర్వ శుభాలకు నిలయమని, పందల వాసుని కరుణాకటాలతో జవహర్ నగర్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ మణికంఠుని కోరుకున్నట్టు తెలిపారు. అనంతరం శ్రీకాంత్ స్వామికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ యూత్ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, డిఎస్ఎస్ జవహర్ నగర్ అధ్యక్షులు అందే నరేందర్, బొల్లా పద్మారావు, నాగేష్ రజక , మిట్టు నాగేష్ యాదవ్, పాత్రికేయులు నరసింహ, తూటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్లో ప్రతిభ చాటిన "సిమ్స్" స్టూడెంట్స్!!

● "ఎడ్యుకేషన్"తో పాటు "స్పోర్ట్స్" ఇంపార్టెంట్● శరీర ఉల్లాసానికి, మానసిక ఉత్తేజానికి క్రీడలు ఉపయోగకరం ● సిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్ ● స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓబులేసు

**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)**విద్యార్థులు ఎడ్యుకేషన్"తో పాటు "స్పోర్ట్స్"కు సైతం ఇంపార్టెంట్ ఇవ్వాలని సిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం కళాశాలలో ప్రిన్సిపల్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.ఓబులేసు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రదీప్, డాక్టర్ లావణ్య తదితరులు.... డిసెంబర్ 30 నుండి వరంగల్ లో జరగనున్న తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంటుకు ఎంపికైన ఫైనలియర్ ఎంబిబిఎస్ విద్యార్థులు జి.అజయ్, టి గణేష్ రాహుల్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఇరువురు మాట్లాడుతూ....... శరీర ఉల్లాసానికి, మానసిక ఉత్తేజానికి క్రీడలు ఉపయోగకరం అని తెలిపారు. ఒత్తిడికిలోను కాకుండా స్పోర్ట్స్ ఆడడం వలన ఉపశమనం పొందవచ్చుని సూచించారు. క్రీడల్లో ప్రతిభ చాటిన మెడికల్ స్టూడెంట్స్ టోర్నమెంట్లో అత్యద్భుత ప్రదర్శన కనబరిచి విజేతలుగా నిలవాలని పలువురు లెక్చరర్లు ఆకాంక్షించారు.

# రాజీవ్ గృహకల్పలో విద్యుత్ సెగ

***మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని ఆశ్రయించిన కాలనీ వాసులు***

***నీటి సరఫరా మోటార్ల కనెక్షన్ కట్ చేస్తామంటున్న అధికారులు : సమస్య పరిష్కారానికి శ్రీశైలం గౌడ్ హామీ***



**కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట, డిసెంబర్ 29, (వార్తాప్రభ) :** జగద్గిరిగుట్ట రాజీవ్ గ ృహకల్ప కాలనీలో నెలకొన్న విద్యుత్ బకాయిల సమస్య పరిష్కారం కోసం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిశారు. షాపూర్ నగర్‌లోని ఆయన నివాసంలో కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. కాలనీ వాసుల కథనం ప్రకారం.. రాజీవ్ గ ృహకల్పలో తాగునీటి సరఫరా కోసం ఉపయోగిస్తున్న విద్యుత్ మోటార్లకు సంబంధించి భారీగా బిల్లులు బకాయి పడ్డాయి. గతంలో ఉన్న కమిటీ ప్రతి ఇంటి నుండి కరెంట్ బిల్లుల కోసం నగదు వసూలు చేసినప్పటికీ, ఆ మొత్తాన్ని విద్యుత్ శాఖకు చెల్లించడంలో వైఫల్యం చెందారని బాధితులు తెలిపారు. బకాయిలు చెల్లించని పక్షంలో మోటార్ల కనెక్షన్లను కట్ చేస్తామని విద్యుత్ అధికారులు హెచ్చరించడంతో, కాలనీలో తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.కాలనీ వాసుల సమస్యను సావధానంగా విన్న కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించారు. వేలాది కుటుంబాలు నివసించే రాజీవ్ గ ృహకల్పలో తాగునీటి సరఫరా నిలిచిపోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు. తక్షణమే ఈ విషయంపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి, కనెక్షన్లు కట్ కాకుండా చూస్తానని, బకాయిల చెల్లింపు విషయంలో తగిన వెసులుబాటు కల్పించేలా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపుతున్న శ్రీశైలం గౌడ్ కు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ నివాసితులు క ృతజ్ఞతలు తెలిపారు

## 3వ రోజుకి చేరుకున్న ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**నూజివీడు: డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్, నూజివీడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడవ రోజు కార్యక్రమాలు యూనిట్-1, యూనిట్-3 ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.బోరవంచ గ్రామంలో మూడవ రోజు కార్యక్రమాలు సోమవారం ఉదయం గంటలకు ఎన్ఎస్ఎస్ సాంగ్‌తో ప్రారంభమయ్యాయి. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేట్ ఆఫీసర్ పీవీ లక్ష్మణరావు, ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. లక్ష్మణ్ రావు నేత ృత్వంలో వాలంటీర్లు ప్రాథమిక ఉర్దూ పాఠశాలకు రంగులు వేసి విద్యార్థులకు శు భ్రమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంటం ఉదయరాజు, కార్యదర్శి ప్రత్తిపాటి శ్యామ్ కుమార్ లు పాల్గొని వాలంటీర్ల సేవలను ప్రశంసించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-3 ఆధ్వర్యంలో రావిచర్ల గ్రామంలో "టెక్నాలజీ మనకు వరం - నిర్లక్ష్యానికి శాపం" అనే నినాదంతో టెక్నాలజీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ ద్వారా ఆధునిక సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని వాలంటీర్లు వివరించారు. భోజన విరామానంతరం యూనిట్-3 వాలంటీర్లు గడప గడపకు వెళ్లి ప్లాస్టిక్ నియంత్రణ, చెత్త సేకరణ, కాలుష్య ప్రభావాలు మరియు పరిశుభ్రత ప్రాముఖ్యతపై గ్రామస్తులకు విస్త ృత అవగాహన కల్పించారు. మూడవ రోజు జరిగిన కార్యక్రమాలపై ట్రిపుల్ ఐటీ నూజివీడు డైరెక్టర్ డా. అమరేంద్ర కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి. లక్ష్మణ్ రావు, డీన్ అకాడమిక్స్ డా. సాధు చిరంజీవి, ఎన్ఎస్ఎస్ అధికారి పి.వి. లక్ష్మణ రావు, ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-3 వాలంటీర్ల సేవాస్ఫూర్తి అంకితభావాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

**బూత్ కన్వీనర్ ను పరామర్శించిన ఏపీ.ఎస్. ఆర్.టి.సి చైర్మన్ కొనకళ్ల**



**కంకిపాడు/పెనమలూరు డిసెంబర్ (వార్తా ప్రభ, ప్రతినిధి)** కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మరియు బూతు కన్వీనర్ షేక్ శ్రీను ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ వలన పెరాలసిస్ తో వైద్యం చేయించుకుంటూ కోలుకున్నారు. టిడిపి మాజీ ఎంపీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# హైదరాబాద్

## మాజీ సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షులు అరెస్ట్



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** కొత్తగూడెం,తెలంగాణలోని మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ రాజేందర్ ను సోమవారం టేకులపల్లి పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ హేయమైన చర్య అని విమర్శించారు.ప్రభుత్వం మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం వలన పలువురు సర్పంచులు అప్పుల పాలై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతుంటే ప్రభుత్వం కనీసం పెండింగ్ బిల్లులపై స్పష్టత ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు.ప్రజా పాలన ప్రభుత్వంలో మాజీ సర్పంచులపై కక్ష సాధింపు ఎందుకు అని ప్రశ్నించారు.

## మంచినీరు, డ్రైనేజ్ సమస్యల పై అధికారులకు ఫాక్స్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్ వినతి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం హెచ్ ఏ ఎల్, ఇతరి కాలనీలకు సంబంధించిన మంచినీటి, డ్రైనేజీల సమస్యలు ఉన్న వీటిని తక్షణమే ప్రాబ్లం క్లియర్ చేయమని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ కి ఫాక్స్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్ వినతి పత్రం అందజేయడం జరిగిం, ఈ కార్యక్రమంలో మెట్టుగూడ ప్రెసిడెంట్ పి గోపాల్ యాదవ్, సమ్మయ్య గణేష్, ఆదర్శ నగర్ ప్రెసిడెంట్ ఎస్ గోపాల్ యాదవ్, జహీరుద్దీన్ నాగేందర్, ఈశ్వర్ రెడ్డి జయరాం, నరేందర్ వెంకటేష్ మాధవి హరీష్ కాల్ మీ వాసులు పాల్గొన్నారు.

## 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 29 (వార్తాప్రభ):**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,త ృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు.దీనిలో భాగంగా సోమవారము హుడా కాలనీ భారతి మహిళా మండలి అధ్వర్యములో సంతోషి మాత గుడి దగ్గర మరియు దీప్తిశ్రీ నగర్ లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న స ృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుందన్నారు.ఈ పోటీలలో విజయలక్ష్మి మరియు రమ్య విజేతలను ఎంపిక చేశారు.ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు అనసూయ,క ృష్ణకుమారి ,రాధారాణి,స్వయంప్రభ ,హేమలత ఫ్రెండ్స్‌వెల్ఫేర్అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి,వాణి సాంబశివరావు,శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జగన్ తోనే తేల్చుకుంటారా ?

అదేంటో వైసీపీకి ఆ జిల్లా ఏ మాత్రం రాజకీయంగా అచ్చి రావడం లేదు. ఏ పార్టీకి ఇన్ని కష్టాలు ఉండవేమో. తాము తయారు చేసిన నాయకులు, పదవులు ఇచ్చి పెద్దగా చేసిన వారే ఎదురు నిలిచి అసలైన ప్రత్యర్ధులుగా మారడమే కాదు ఏకంగా పార్టీ ఊపిరిని ఉసురుని తీస్తున్నారు. దాంతో అంతంత మాత్రంగా ఉన్న పార్టీ మరింతగా పాతాళానికి కృంగిపోతోంది. అచ్చంగా చూస్తే శ్రీకాకుళం జిల్లాలో వైసీపీ పరిస్థితి ఇలాగే ఉంది. పార్టీని చక్కదిద్దడానికి అధినాయకత్వం వ్యవహరిస్తున్న తీరు కూడా మొదటి నుంచి సరిగ్గా లేకపోవడం వల్లనే ఇపుడు ఈ దుస్థితి దాపురించింది అని అంటున్నారు. ఇదిలా ఉంటే శ్రీకాకుళం జిల్లాలో దశాబ్దాలుగా రాజకీయం చేస్తూ వస్తున్న ధర్మాన సోదరులకు ఇపుడు ఎన్నడూ లేని పరిస్థితి ఎదురవుతోంది. తమను పూర్తిగా టార్గెట్ చేసి దువ్వాడ శ్రీనివాస్ రచ్చ చేస్తూంటే ఏమీ చేయలేని పరిస్థితి ఉది రాజకీయ చాణక్యం అంటే ధర్మాన ఫ్యామిలీదే అని అంతా అంటారు. అలాంటి ఫ్యామిలీనే దువ్వాడ గట్టిగా ఢీ కొడుతున్నారు. ఎందాకైనా అన్నట్లుగా సవాల్ చేస్తున్నారు ఆయన రెండు రోజుల క్రింతం నిమ్మాడ జాతీయ రహదారి వద్ద కారు ఆపి మరి వదిలిన వీడియో బైట్ కానీ ధర్మాన ఫ్యామిలీని నేరుగా చాలెంజ్ చేసిన తీరు కానీ ఒక్కసారిగా వైసీపీని కదిలించేసింది. సరిగ్గా ఇదే అనుమానంతో ధర్మాన సోదరులు ఉన్నారని అంటున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసి ఏడాది పైగా అవుతోంది అయినా తాను వైసీపీకి చెందిన నేతనే అని దువ్వాడ చెప్పుకుంటున్నారు. అంతే కాదు ఏదో నాటికి తిరిగి వైసీపీ నుంచే పోటీ చేస్తారు అని ఆయన అనుచరులు అంటున్నారు అంటే ఆలోచించాల్సిందే అన్నది ధర్మాన అనుచరుల వైపు నుంచి వస్తున్న మాటగా ఉంది. పెద్దల దన్ను లేకపోతే దువ్వాడ ఈ విధంగా జోరు చేయగలుగుతారా అన్న డౌట్లు కూడా అదే పార్టీలో కొందరికి వస్తున్నాయట. సత్తా ఉంటే తనను వైసీపీ నుంచి బహిష్కరించి చూడాలని దువ్వాడ గట్టిగా సవాల్ చేస్తున్నారు. మరి ఆ పని అధినాయకత్వం ఎందుకు చేయడం లేదు అన్నది ఒక చర్చ. అయితే దువ్వాడను పూర్తిగా బహిష్కరిస్తే ఆయన ఫ్రీ బర్డ్ అవుతారు, అపుడు ఆయన దూకుడు ఇంకా ఎక్కువ అవుతుందని నేరుగా అధినాయకత్వం మీదనే టార్గెట్ చేస్తారు అని కూడా అంటున్నారు మరో వైపు ఆయనను బహిష్కరిస్తే ఎమ్మెల్సీ సీటు ఖాళీ అయి టీడీపీ కూటమికి పోతుంది దాంతో అధినాయకత్వం ఈ విషయంలో ఆచీ తూచీ అన్నట్లుగా ఉంది. కానీ ఇలాగే దువ్వాడను వదిలేస్తే మాత్రం అది పార్టీకి అతి పెద్ద డ్యామేజ్ గానే ఉంటుంది అని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఇక ఈ విషయంలో ఉపేక్షించేది లేదని ధర్మాన సోదరులు గట్టి పట్టుదలతో ఉన్నారు అని అంటున్నారు జగన్ వద్దకే వెళ్ళి ఏదో ఒకటి తేల్చుకోవాలని చూస్తున్నారు అని అంటున్నారు ఏమి జరిగితే అదే జరుగుతుంది అని దువ్వాడను పార్టీ నుంచి బహిష్కరించడమే బెటర్ అన్నది ధర్మాన అనుచరులలో వినిపిస్తున్న మాట అంటున్నారు. మరి ఈ విషయంలో కనుక అధినాయకత్వం ఇంకా ఇలాగే కొనసాగిస్తే మాత్రం ధర్మాన సోదరులు కూడా ఆగ్రహంతో ఏ నిర్ణయం తీసుకుంటారో అన్నది కూడా చర్చగా ఉంది. మొత్తానికి పార్టీ జిల్లాలో చీలిక దిశగా సాగుతోంది అన్నది మాత్రం హీటెక్కించే ప్రచారంగా ఉంది అని అంటున్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "60" ఫిర్యాదులు.





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది.ఈ నేపధ్యంలో ఈ సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్ , క్రైమ్ ఏ.డి.సి.పి. ఎం రాజారావు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించారు.బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 60 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఈరోజు అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 27, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 7, కొట్లాటకు సంబంధించినవి 3, వివిధ మోసాలకు సంబంధించినవి 5, మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి 3, దొంగతనాలకు సంబంధించి 5, వివిధ సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 10 మొత్తం 60 ఫిర్యాదులును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్ , క్రైమ్ ఏ.డి.సి.పి ఎం రాజరువు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## హైస్కూల్‌కు రూ.10వేల కుర్చీల వితరణ...



**గుడ్లవల్లేరు: డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** మండలంలోని పెంజెంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, కన్స్ట్రక్షన్ రంగానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బొప్పన కష్ణప్రసాద్ రూ.10వేల విలువ చేసే కుర్చీలను సోమవారం వితరణగా ఇచ్చారు. సేవా దక్పథంతో విరాళంగా అందజేసిన కష్ణపసాద్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది కతజ్ఞతలు తెలియజేశారు.

# 3వ ప్రపంచ తెలుగు మహాసభలలో చౌప్పా రాఘవేంద్రశేఖర్ కి విశిష్ట సేవాపురస్కారం




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రానున్న 20 26 లోజనవరి 3, 4, 5 తేదీలలో అమరావతిలో మూడు రోజులపాటు ఆంధ్ర సారస్వత పరిషత్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలలో నవమల్లెతీగ మాసపత్రిక సీనియర్ సబ్ ఎడిటర్ చౌప్పా రాఘవేంద్రశేఖర్ కి పత్రికారంగం నుండి విశిష్ట సేవా పురస్కారం అందజేస్తున్నట్టు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ నుండి పురస్కార ప్రదాన పత్రిక అందింది. ఐదు రాష్ట్రాల గవర్నర్లు, హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, వివిధ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, 40 దేశాలకు సంబంధించిన సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొంటున్న ఈ మూడురోజుల సాంస్కృతిక కుంభమేళాలో తనకు పురస్కారం లభించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని రాఘవేంద్రశేఖర్ తెలిపారు. రాఘవేంద్రశేఖర్ గత 30 ఏళ్ళుగా పత్రికరంగంలోనే తన సేవలందిస్తున్నారు. ముప్పయ్ యేళ్ళ తన కృషికి సరైన గుర్తింపునిచ్చి పురస్కారం అందజేస్తున్న ఆంధ్రసారస్వతి పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ కి, ఇతర బాధ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# మధ్య తరగతి విద్యాదీపం కెబిఎన్ కాలేజీ -ఎంపి కేశినేని శివనాథ్





**విజయవాడ పశ్చిమ డిసెంబరు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేద, మధ్య తరగతి ప్రజలకు ఉత్తమ విద్యావకాశాలు కల్పించాలనే సమున్నత ఆశయంతో స్థాపించిన విద్యాసంస్థ కెబిఎన్ కాలేజీ అని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కెబిఎన్ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం (కోసా) ఆదివారం ఆనందోత్సాహాల మధ్య అత్యంత వేడుకగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శివనాథ్ మాట్లాడుతూ 60 ఏళ్ళ వేడుక చేసుకుంటున్న కెబిఎన్ కాలేజీ పూర్వవిద్యార్థులు వేలాదిగా దేశ విదేశాల్లో స్థిరపడ్డారన్నారు. చంద్రయాన్ ప్రయోగంలో కీలకమైన విడిభాగాలు తయారుచేసిన బి.ఎన్.రెడ్డి వంటి ప్రముఖుల ద్వారా కాలేజీ కీర్తి ఖండాంతరాలు దాటి వ్యాపించిందన్నారు. తాను ఇక్కడ చదువుకోకపోయినా, కెబిఎన్ కాలేజీ తన సొంత కాలేజీ అనే భావన కలుగుతుందన్నారు. పూర్వ విద్యార్థులందరూ కాలేజీ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. మరో మూడు నెలల్లో కాలేజీలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. టాలీవుడ్ నటుడు, కాలేజీ పూర్వవిద్యార్థి సుహాస్ మాట్లాడుతూ కెబిఎన్ కాలేజీ నేర్పించిన క్రమశిక్షణ, చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఇచ్చిన ప్రోత్సాహం వల్లనే సినీ రంగంలో తాను నిలదొక్కుకోవటం సాధ్యమైందన్నారు. సీనియర్ ఐ ఎఫ్ ఎస్ అధికారి జె.ఎ.సి.ఎస్.రావు మాట్లాడుతూ తన చదువుకు అడ్డంకి ఏర్పడిన పరిస్థితుల్లో కెబిఎన్ కాలేజీ అధ్యాపకులు ఇచ్చిన ప్రోత్సాహంతో చదువు పూర్తిచేసి, ప్రస్తుతం సివిల్ సర్వీస్ అధికారిగా ఉన్నట్లు చెప్పారు. మాజీ డి ఎస్ పి అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తనలోని క్రీడాసక్తిని ఇక్కడి అధ్యాపకులు గుర్తించి ప్రోత్సహించడం వల్లే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించి, అంచలంచెలుగా ఎదిగి పోలీసు శాఖలో ఉన్నతాధికారి స్థాయికి చేరుకోగలిగినట్లు చెప్పారు. ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ జనరల్ సెక్రటరీ గోపిశెట్టి మల్లయ్య మాట్లాడుతూ తాను కూడా ఈ కళాశాల విద్యార్థినే అని, ఇక్కడే చదువుకుని, ఇక్కడ సంస్థలకు జనరల్ సెక్రటరీ కావటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ పూర్వవిద్యార్థులు కాలేజీ సంపదగా అభివర్ణించారు. సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ కాలేజీ అభివృద్ధిలో పూర్వవిద్యార్థుల సహకారం మరువలేనిదన్నారు. హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మొత్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్రాంత అధ్యాపకులు, ప్రముఖ పూర్వ విద్యార్థులను ఎంపి కేశినేని శివనాథ్ సత్కరించారు. కెబిఎన్ కాలేజీ వైస్ ప్రెసిడెంట్ చిట్టూరి నాగేంద్ర, ప్రెసిడెంట్ ఉసిరిక ఉమా మహేశ్వరరావు, ప్రముఖ పూర్వ విద్యార్థులు రమేష్ బాబు (సి ఈ ఓ, సి ఛానెల్), డాక్టర్ ఆర్.కె. అయోధ్య (ప్రముఖ సైకాలజిస్ట్), జె.ఎ.సి.ఎస్.రావు (ఐ ఎఫ్ ఎస్ అధికారి, ఛత్తీస్ ఘడ్), నందిపాటి శ్రీనివాసరావు (ప్రముఖ న్యాయవాది) తదితరులు పాల్గొన్నారు.

# ఫిలదెల్ఫియా ఎ.జి చర్చ్ ను సందర్శించిన ఎంపీ కేశినేని శివనాథ్

రెవ. చార్లెస్ పి.జాకబ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** నియోజకవర్గం సితార సెంటర్ వద్ద వున్న ఫిలదెల్ఫియా ఎ.జి చర్చ్ ను ఎంపీ కేశినేని శివనాథ్ సోమవారం సందర్శించారు. చర్చ్ కు విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ కు పుష్పగుచ్ఛం అందించి రెవ. చార్లెస్ పి.జాకబ్, రెవ.డా.ఫిలిప్ పి.జాకబ్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. సమాజంలో శాంతి, ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించడంలో చర్చిల పాత్ర ఎంతో కీలకమైనది. ఫిలడెల్ఫియా ఎ.జి చర్చ్ చేస్తున్న సేవలు అభినందనీయం. రానున్న నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం, శాంతి, సమృద్ధిని తీసుకురావాలి" అంటూ రెవ. చార్లెస్ పి. జాకబ్‌కు ఎంపీ కేశినేని శివనాథ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఫిలడెల్ఫియా ఎ.జి చర్చ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన సహకారం వుంటుందన్నారు."ప్రజా ప్రతినిధిగా ఎంపీ కేశినేని శివనాథ్ అన్ని వర్గాల ప్రజలను సమానంగా ఆదరిస్తూ, సామాజిక ఐక్యతకు కృషి చేయడం ఆనందంగా ఉంది. ఆయనకు దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి" అంటూ రెవ. చార్లెస్ పి.జాకబ్ ఆకాంక్షించారు. అనంతరం రెవ. చార్లెస్ పి. జాకబ్‌తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ నాయకులు ఇత్తడి చార్లెస్, చాట్ల రాజశేఖర్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్.ఐ.ఆర్.డి ఎన్టీఆర్ జిల్లా అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రేగళ్ల లక్ష్మణరావు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, శాప్ డైరెక్టర్ సంతోష్ కుమార్, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ బేవర సాయి సుధాకర్, నియోజకవర్గ ఎస్సీ సెల్, తెలుగు యువత, ఐటిడిపి అధ్యక్షులు పైడిమాల సుభాషిణి, ఆర్.మాధవ, ఎమ్.చైతన్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభానీ, క్లస్టర్ ఇన్చార్జ్ సుబ్బారెడ్డి , 45వ డివిజన్ ప్రెసిడెంట్ పేరం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి షేక్ సుభానీ, డివిజన్ సీనియర్ నాయకులు మైలవరపు కృష్ణ, పూల కాంతారావు డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, బడుగు వెంకన్న, కుంచం దుర్గారావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ఆమోదయోగ్యం - ఆహ్లాదకరంగా - ఆరోగ్యంగా - హానిరహితంగా ఉండాలి.

### నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి రాజశేఖర్ బాబు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్.జిల్లా నగర ప్రజలకు , పోలీస్ సిబ్బంది, అధికారులకు ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసు కమిషనర్ శ్రీ ఎస్. వి రాజశేఖర్ బాబు ముందస్తు గా 2026 సంవత్సర నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలిపారు.ఈ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబర్ 31వ తేది రాత్రి నిర్వహి%శీ%చుకొనే వేడుకలకు ప్రజల భద్రతను దృష్టిలో వుంచుకొని ఆంక్షలు తప్పని సరి చేశారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి పోలీసులకు సహకరిస్తూ, పోలీసు కఠిన చర్యలు నుంచి దూరంగా వుండాలని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి రాజశేఖర్ బాబు విజయవాడ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**నగర ప్రజలకు సూచనలు:-** అర్ధరాత్రి రోడ్డుమీద వేడుకలకు అనుమతులు లేదు. వాహనములు నడుపు వ్యక్తి అతి వేఘంగా, అజాగ్రత్తగా వాహనము నడప రాదు.ట్రిపుల్ రైడింగ్ చేసి వాహనము నడుప రాదు.మద్యం సేవించి వాహనములు నడుప రాదు. ప్రధాన రహదారులు అయిన బందర్ రోడ్డు, ఏలూరు రోడ్డు, బి.ఆర్.టి. ఎస్. రోడ్ల పై పూర్తిగా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నారు. అదే విధంగా బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్లు (కొత్త, పాత) , కనక దుర్గా ఫ్లైఓవర్ ల పై ట్రాఫిక్ అనుమతించ బడదు.గు%శీ%పులు గుంపులుగా చేరి నడి రోడ్డు పై కేకులు కోసి అల్లర్లు చేయరాదు.డిసెంబర్ 31వ తేది రాత్రివేళ కేకలు వేస్తూ వాహనములపై తిరుగ రాదు.హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని సి పి హెచ్చరించారు.డిసెంబర్ 31వ తేది రాత్రివేళ నగరంలో గస్తీ ముమ్మరంగా వుంటుంది.

**ప్రత్యేక హెచ్చరిక:-** మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.మద్యం సేవించి వాహనములు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోన బడును.ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసివేసి అధిక శబ్దాలతో హోరెత్తించడం, అతి వేగంతో రోడ్ల పై తిరగటం, వాహనములు నడుపుతూ విన్యాసాలు ప్రదర్శించడం, బాణాసంచా పేల్చడం వంటి వాటివలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్ధులకు, చిన్న పిల్లలకు , రోగులకు ఇబ్బంది కలుగుతుంది. కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.పై సూచనలను పాటించి నూతన సంవత్సర వేడుకలను ఆహ్లాదకర వాతావరణం లో జాగ్రత్తగా రోడ్డు ప్రమాదములకులోను కాకుండా, ఇతరులను ఇబ్బందులకు మరియు ప్రమాదాలకు గురిచేయకుండా జరుపుకోవాలని సి పి విజ్ఞప్తి చేశారు.

## 3వ ప్రపంచ తెలుగు మహాసభలలోచౌప్పా రాఘవేంద్రశేఖర్ కి విశిష్ట సేవాపురస్కారం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రానున్న 20 26 లోజనవరి 3, 4, 5 తేదీలలో అమరావతిలో మూడు రోజులపాటు ఆంధ్ర సారస్వత పరిషత్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలలో నవమల్లెతీగ మాసపత్రిక సీనియర్ సబ్ ఎడిటర్ చౌప్పా రాఘవేంద్రశేఖర్ కి పత్రికారంగం నుండి విశిష్ట సేవా పురస్కారం అందజేస్తున్నట్టు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ నుండి పురస్కార ప్రదాన పత్రిక అందింది. ఐదు రాష్ట్రాల గవర్నర్లు, హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, వివిధ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, 40 దేశాలకు సంబంధించిన సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొంటున్న ఈ మూడురోజుల సాంస్కృతిక కుంభమేళాలో తనకు పురస్కారం లభించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని రాఘవేంద్రశేఖర్ తెలిపారు. రాఘవేంద్రశేఖర్ గత 30 ఏళ్ళుగా పత్రికరంగంలోనే తన సేవలందిస్తున్నారు. ముప్పయ్ యేళ్ళ తన కృషికి సరైన గుర్తింపునిచ్చి పురస్కారం అందజేస్తున్న ఆంధ్రసారస్వతి పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ కి, ఇతర బాధ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## వృద్ధులకు మహిళలకు నూతన సంవత్సర ముందస్తు కానుకలు అందజేత





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాబోవు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జ్యోజీ నగర్ విచారణలోని విన్స్ అండ్ పాల్ సొసైటీ సభ్యులు అందరూ కలిసి సుమారు 50 మంది పేద వృద్ధులకు బియ్యము పప్పు నూనె దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతలు రెవరెండ్ ఫాదర్ ఎం చిన్నప్ప, వనంబత్తిన ప్రవీణ్, గోడపాటి జేమ్స్, తదితర దాతల చేత ఇచ్చినవి మిగిలినవి విన్స్ అండ్ డిపాల్స్ సొసైటీ సభ్యులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విన్స్ అండ్ దీపాల్స్ సొసైటీ వెస్ట్ ఏరియా కౌన్సిల్ ప్రెసిడెంట్ సిహెచ్. ప్రతాప్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ జోసఫ్ రాజు, ఏరియా కౌన్సిల్ ప్రెసిడెంట్ జక్కి రమేష్ పాగోలు శ్రీనివాస రావు , మహిళా కాన్ఫరెన్స్ ప్రెసిడెంట్ సెక్రటరీ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## రెడ్డిగూడెం పిఎసిఎస్ రాష్ట్రంలో రెండో స్థానం సాధించడం గర్వకారణం సుబ్బారెడ్డి




**రెడ్డిగూడెం డిసెంబర్ 29(వార్తాప్రభ ప్రతినిధి ):**రెడ్డిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నేషనల్ కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సమస్త నుంచి రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించడం ప్రతి గ్రామస్థుడికి గర్వకారణమని పిఎసిఎస్ అధ్యక్షులు ఉయ్యూరు సుబ్బారెడ్డి తెలిపారు.ఈ ఘనత రైతుల సహకారం, సిబ్బంది కష్టపాటు, సంఘ అభివృద్ధికి తీసుకున్న సమిష్టి నిర్ణయాల ఫలితమని ఆయన పేర్కొన్నారు. పిఎసిఎస్ ను ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దే దిశగా చేపట్టిన కార్యక్రమాలు, రైతులకు అందిస్తున్న పారదర్శక సేవల వల్లే ఈ గుర్తింపు దక్కిందన్నారు.రాబోయే రోజుల్లో రైతుల ఆర్థికాభివృద్ధి, సాంకేతిక సహాయం, రుణాల సకాలంలో పంపిణీ, సంక్షేమ పథకాల అమలులో మరింత వేగం పెంచుతామని ఉయ్యూరు సుబ్బారెడ్డి స్పష్టం చేశారు.ఈ విజయం రెడ్డిగూడెం గ్రామానికి మాత్రమే కాదు, మొత్తం మండలానికి గర్వకారణమని ఆయన అన్నారు.

## కేంద్ర మాజీమంత్రి పల్లం రాజును సత్కరించిన ఆకుల శ్రీనివాస్




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 29: (వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు విజయవాడ వచ్చిన సందర్భంగా సోమవారం భవానిపురంలోని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పల్లంరాజును ఆకుల శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనితీరు, వర్తమాన రాజకీయాల గురించి కొద్దిసేపు వారు ముచ్చటించుకున్నారు. ఈ కార్యక్రమంలో నరహరిశెట్టి నరసింహారావు, అల్లం పూర్ణచంద్రరావు ,పంచకర్ల కళ్యాణ్, కార్తీక్ పులి, గొల్లు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యుల పై జరిగిన వరుస దాడులను కండించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు

- కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు రక్షణ కరువైంది
- తెలుగుదేశం పార్టీ లో ఉన్న ఆర్యవైశ్య ప్రముకులు ఎందుకు స్పందించడంలేదు ? మీరు ఆర్యవైస్యులు కాదా
- పొదిలి ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలి
- ఆర్యవైశ్యుల పై జరుగుతున్నా వరుస దాడుల పై హెూమ్ మంత్రి అనిత స్పందించాలి
- ఆర్య వైశ్య మహిళ జ్యోతి పై పోలీసుల బెదిరంపులు హేయం
- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు రక్షణ కరువైందని రాష్ట్రంలో వరుసగా అనేక చోట్ల ఆర్యవైశ్యుల పై దాడులు చేస్తున్నారని ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ మాజీ మంత్రి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఎసి సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు తన కార్యాలయం నుంచి సోమవారం ఒక ప్రకటన విడుదల చేసారు. ఆ ప్రకటనలో వెలంపల్లి మాట్లాడుతూ ఓ ప్రక్కన ఆర్యవైశ్యుల వ్యాపారాల పై అధికారుల దాడులు మరొపక్కన పోలీసుల వేధింపులతో ఆర్యవైశ్యులను రాష్ట్ర వ్యాప్తంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. పొదిలిలో ఓ ఆర్యవైశ్య వ్యాపారస్తుడైన అవినాష్ ను అక్కడ ఎస్సై దుర్భాషలాడి చితకబాధి లాఠీతో రక్తం వచ్చేడట్టు కొట్టినటువంటి వైనం చూస్తుంటే ఆర్యవైశుల్యలంటే ప్రభుత్వానికి ఈ ప్రభుత్వంలో ఉన్న అధికారులకు చులకనభావంగా ఉందన్నారు. రక్త స్రావంతో ఉన్నటువంటి అవినాష్ ఆసుపత్రిలో వైద్యం చేపించుకుందామని వెళ్తే ఆసుపత్రి నుంచి కూడా తీసుకువచ్చి మరల కొట్టారు. దానిని ప్రశ్నించినటువంటి అతని తండ్రిని కూడా పోలీసులు కొట్టడాన్ని తీవ్రంగా కండించారు. ఇది యావత్తు ఆర్యవైశ్యుల పై దాడి జరిగిందని భావిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత ఎస్సై ఎవరైతే ఉన్నారో వారిని వెంటనే సస్పెండ్ చేసి అయన పై చట్టప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. దీనిపై హెూమ్ మంత్రి వెంటనే స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు సిద్దమవుతామన్నారు. పొట్టి శ్రీరాములుకి విగ్రహం కడుతున్నామని చందాలు వాసులు చేయడం కాదు ముందు ఆర్యవైశ్యులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేసారు. పల్నాడు పోలీస్ స్టేషన్ లో ఓ ఆర్య వైశ్య మహిళను అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్ లో ఉంచడాన్నీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఆర్యవైశ్యులంటే ఈ ప్రభుత్వానికి అంత చులకనగా ఉందా అని ప్రశ్నించారు. జ్యోతి ని అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్ సెల్ లో ఉంచడమేంటి. మహిళకు రక్షణ కల్పించాల్సినటువంటి పోలీసులు ఇంత నీచంగా అర్ధరాత్రి వరకు ఆర్యవైశ్య మహిళను పోలీస్ స్టేషన్ లో ఉంచడమే కాకుండా 72 సంవత్సరాల వయసు కలిగి నడవలేని పరిస్థితి లో ఉన్న జ్యోతి అత్తాగారైన కోడూరు మహాలక్ష్మి గారిని స్టేషన్ కి తీసుకువెళ్లిన వైనం చూస్తుంటే మహిళలంటే ఈ ప్రభుత్వానికి ఇంత చులకన అని ప్రశ్నించారు. పదే పదే లోకేష్ గారు ప్రస్తావించే రెడ్ బుక్ రాజ్యాంగం ఆర్యవైశ్యుల పైన ఆర్యవైశ్య మహిళల పైనఅవలంబిస్తున్నారన్నారు. ఈ వరుస దాడుల పై రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర హెూమ్ మంత్రి అనిత స్పందించకపోతే యావత్తు వ్యాపారస్తులను కలుపుకొని రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఆర్యవైశ్యుల పై జరిగిన వరుస దాడులను తెలుగుదేశం పార్టీ లో ఉన్న ఆర్యవైశ్య ప్రముకులు ఎందుకు స్పందించడంలేదు మీరు ఆర్యవైశ్యులా కాదా అని ప్రశ్నించారు. ఈ వైఫల్యాలకు కారణమైన హెూమ్ మంత్రి అనిత వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేసారు.



## 3 న జరుగు హిందూ సమ్మేళనం జయప్రదం చేయండి



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 29 ( వార్త ప్రభ)** జగయ్యపేట నియోజకవర్గం లోని పెనుగంచిప్రోలు గ్రామం లో సోమవారం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి దేవాలయము నందు హిందూ సంఘానికి సంబంధించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ హిందూ బంధువులందరికీ నమస్కారం, ముఖ్యంగా దేశం మొత్తం హిందూ సమ్మేళనాలు జరుగుతున్న సమయంలో మన ఎన్టీఆర్ జిల్లా జగయ్యపేట్ట నియోజకవర్గం పెనుగంచిప్రోలు గ్రామంలోఈ హిందూ సమేళాన కార్యక్రమంలో నిర్వహించబడుతుంది. కావున గ్రామంలో ప్రతి మహిళ,ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, హిందూ బంధువులు, గ్రామ పెద్దలు, గ్రామ మహిళ లు పెద్ద ఎత్తున అందరూ కలిసి సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు మున్నేరు బ్రిడ్జి పక్కన వేచి యున్న వేణుగోపాల స్వామి ఆలయం వద్దకు రాగలరని కోరారు.,గ్రామ పెద్దల, హిందూ బంధువుల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఇదే ఆహ్వానం అన్నిహిందూ బంధువులు తెలిపారు.

## సమస్యలకు మీకోసం కార్యక్రమం ద్వారా చక్కటి పరిష్కారం-ఏఎస్పి సత్యనారాయణ.



**మచిలీపట్నం డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు సోమవారం ఏఆర్ అడిషనల్ ఎస్పి బి.సత్యనారాయణ మీకోసం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలు మూలల నుండి వచ్చిన, ఫిర్యాదుదారులవద్ద నుండి అర్జీలు అందుకుని, వాటిని సకాలంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మెత్తం 45 అర్జీలు స్వీకరించగా స్వీకరించిన అన్ని ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు పరిష్కారం నిమిత్తం పంపించారు.

**మీకోసం లో వచ్చిన ఫిర్యాదుల వివరాలు.** యనమలకుదురు నుండి ఒక మహిళ వచ్చి తన భర్త 2014 లో మరణించాడని, అప్పటి నుండి అత్తవారింటి వద్ద ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నామని, భర్త లేడనే నెపంతోఆడపడుచు, ఆమె భర్త, అత్తింటి వారు, అనేక రకాలుగా హింసించడం చేస్తున్నారని, 2013, ఏప్రియల్ నెలలో తన అత్తగారు కూడా కాలం చేయగా వీరి ఆగడాలకు అడ్డు అదుపూ లేదని, పిల్లలతో సహా ఇంటినుండి గెంటి వేసారని , న్యాయం చేయమని ఫిర్యాదు. మచిలీపట్నం నుండి ఒక మహిళ వచ్చి తనకు చల్లపల్లి మండలం కు చెందిన వ్యక్తితో వివాహం జరిగిందని, కొంతకాలం కాపురం సజావుగానే సాగిందని, ఆడపిల్ల పుట్టిందనే కారణం గా రెండు సంవత్సరాలా నుండి పుట్టింటి వద్దే ఉంటూ మానసికంగా అనేక ఇబ్బందులు పడుతున్నానని, న్యాయం చేయమని ఫిర్యాదు.

## తాతయ్య ప్రబోధం

లేకుండా సాధన
పొందలేము విజయము
లేకుంటే వేదన
ఎరుగలేము మోదము
కష్టమైన కార్యము
ఇష్టంగా చేయాలి
చిత్త శుద్ధి ఉంటే
ఏదైనా సులభము
వేయొద్దు వాయిదా
ఉండదోయ్! ఫాయిదా
గుర్తించుకో సదా
లేకపోతే వృథా
ఉండాలి ఆశయము
దానికై ఆరాటము
ఫలితం వచ్చు వరకు
చేయాలి పోరాటము



-గద్వాల సోమన్న,
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

## రెవిన్యూ సమస్యల కోసం రెవిన్యూ క్లినిక్.- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.




**మచిలీపట్నం డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి**జిల్లాలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్లు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ రెవిన్యూ క్లినిక్లను ప్రారంభించి, పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో 5 కౌంటర్లు ఏర్పాటు చేశారు. అందులో దరఖాస్తుల పరిశీలన, సలహా సూచనల విభాగము, 22-ఏ సమస్యలు, భూసేకరణ సంబంధిత సమస్యలు, ఆర్ఓఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు, సుమోటో అడంగల్ కరెక్షన్ సంబంధిత సమస్యలు, రీ సర్వే, విస్తీర్ణం తేడా, జాయింట్ ల్యాండ్ పార్సల్ మ్యాప్ (ఎల్పిఎం) సంబంధిత సమస్యలు, ఇతర రెవెన్యూ సమస్యల విభాగాలున్నాయి. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్లో రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు విషయమై ప్రస్తావించి ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి మంచి విధానాలను అన్ని జిల్లాల్లో చేపట్టాలని ఆదేశించారన్నారు. ఇందులో భాగంగానే జిల్లాల్లో కూడా రెవెన్యూ క్లినిక్ ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఎక్కువగా భూసంబంధ సమస్యలు ఉంటున్నాయని వాటన్నిటికీ రెవిన్యూ క్లినిక్ ద్వారా చక్కటి పరిష్కారం లభించనుందన్నారు. ప్రజలందరూ రెవిన్యూ క్లినిక్లను సద్వినియోగం చేసుకొని వారి భూ సంబంధ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

### వైయస్సార్సీపీ ఎస్సీ నేత కన్నమాల డిమాండ్



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 29( వార్త ప్రభ)** శ్రీకాకుళం జిల్లా లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అవమానం, ఇది దళితులపై దాడి కాదు భారత రాజ్యాంగంపైనే దాడి అని రాష్ట్ర వై ఎస్ ఆర్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్ పేర్కొన్నారు. ఈ సందరరేగా కన్నమాల మాట్లాడుతూ శ్రీకాకుళం నగరం, బాలాజీ నగర్లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కొంతమంది దుండగులు అవమానకరంగా ప్రవర్తించి చేయి విరగ కొట్టడం క్షమించరాని నేరమన్నారు. భారతదేశ కోసం ఎన్నో అవమానాలను దిగమింగుకొని నిద్రలేని రాతలు ఎన్నో గడిపి ఒక నిర్దిష్టమైన రాజ్యాంగాన్ని రాసి ప్రపంచమంతా మెచ్చుకునే విధంగా ఒక తలమాలికంగా నిలిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించడం ఆంధ్ర రాష్ట్ర కూటం ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. ఇది సామాన్యమైన ఘటన కాదు, ఇది రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై జరిగిన బహిరంగ దాడికి నిదర్శన నన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని గౌరవించుకోవడం కేవలం దళితుల బాధ్యత కాదు,ఆయన భారతదేశంలోని ప్రతి పౌరుడికి చెందిన మహానాయకుడన్నారు. అలాంటి ప్రపంచ మేధావి, మహెూన్నతుని విగ్రహానికి అవమానం జరగడం అంటే దేశంలోని ప్రతి పౌరుడిని అవమానించినట్టే అని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా విజయవాడ నడిబొడ్డున125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంశ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, ఆ విగ్రహ పరిసరాలను కూటమి ప్రభుత్వం సరిగా సంరక్షించకపోవడం, భద్రత కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. కూటమి, ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇలాంటి సంఘటనలకు కారణమవుతోందన్నారు. రాష్ట్రము లో చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో దళితులపై దాడులు, దళిత ఆడబిడ్డలపై సామూహిక హత్యలు, దళితులను గ్రామాలనుంచే వెలివేయటం అంబేద్కర్ విగ్రహాలకు అవమానాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఇవన్నీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల గౌరవం లేని మనస్తత్వాలకి, ప్రభుత్వ బలహీన వైఖరికి నిదర్శనం. ఈ రోజు అంబేద్కర్ విగ్రహం పై జరిగిన దాడి అనేది... ఇది భారత రాజ్యాంగానికి జరిగిన అవమానం,ఇది దేశ ప్రజలందరికీ జరిగిన అవమానమన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూర్తి భద్రత కల్పించాలి, ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అంబేద్కర్ విగ్రహాలకు అవమానం చేస్తే కఠిన శిక్షలు విధించే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలనీ,లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాలు, అంబేద్కర్ అభిమానులు, దళిత సంఘాలు కలసి ఉద్యమాలకు సిద్ధమవుతాయని కూటమి ప్రభుత్వాన్నీ కన్నమాల శామ్యూల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కుక్కల శ్రీధర్, జిల్లా పంచాయతీ రాజ్ విభాగ కార్యదర్శి శీలం మంగారావు, జగ్గయ్యపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కిసరి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుల పోస్టులను రాజకీయాలు చేయవద్దు

### కార్మికులకు అన్యాయం జరిగితే ఉద్యమం తప్పదు




**విజయవాడ పశ్చిడిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ నుండి జనరల్ బడ్జెట్ ద్వారా తీసుకుంటున్న కార్మికుల పోస్టులకు డ్వాక్రా గ్రూపులలో ఉండి ఇప్పటికే కాంట్రాక్ట్ పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, కరోనా, వరదల సమయంలో పనిచేసిన కార్మికులకు సీనియారిటీ ప్రకారం పోస్టులలో అవకాశం కల్పించాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తోం. యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో సోమవారం రాజరాజేశ్వరావుపేటలోని 57వ డివిజన్ శానిటరీ కార్యాలయం వద్ద కార్నర్ మీటింగ్ జరిగిం. ఈ సందర్భంగా యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దే రాజా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నగరంలో అదనపు పారిశుద్ధ్య కార్మికుల అవసరం ఏర్పడినప్పుడు అనగా కరోనా, దసరా, భవాని మాలలు, స్వచ్ఛ సర్వేక్షన్, సిల్ట్ తొలగింపు, ఎన్నికలు, అత్యవసర పనులు మరియు ఈ మధ్యకాలంలో వచ్చిన వరదలు సందర్భంగా అనేకమంది కాంట్రాక్ట్ కార్మికులు రెగ్యులర్ గా పనిచేయుచున్నారని అన్నారు. నగరంలో జరుగుతున్న ముఖ్యమైన కార్యక్రమాలలో పారిశుద్ధ్య కార్మికులు అవసరమైనప్పుడల్లా వీరు వచ్చి పని చేయుచున్నారని, వీరందరికీ పారిశుద్ధ్య పనుల పట్ల పూర్తి అవగాహన ఉందని అన్నారు. వీరందరూ కూడా ఎప్పటినుండో డ్వాక్రా గ్రూపులలో కూడా ఉన్నారని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల పోస్టులలో రాజకీయాలకు చేరాయని, పనిచేసే కార్మికులకు అవకాశం కల్పించకుండా రాజకీయ నాయకులకు కోటాల ప్రకారం పందేరం చేస్తే మున్సిపల్ యూనియన్ చూస్తూ ఊరుకోదన్నారు. నగరపాలక సంస్థ నుండి అదనంగా తీసుకోనున్న పారిశుద్ధ్య కార్మికుల పోస్టులకు సీనియారిటీ ప్రకారం తీసుకోకపోతే ఏఐటీయూసిగా ఉద్యమం చేస్తామని అన్నారు. అవసరమైతే న్యాయపోరాటానికి కూడా సిద్ధంగా ఉంటామని తెలిపారు. తక్షణం రాజకీయాలు మానుకొని కష్టపడే వారికి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు జడ్పీ జేమ్స్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి చైర్మన్ ఆర్థిక సాహయం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మునిసిపాలిటీ ముత్యాల చెరువు లో నివాసం ఉంటున్న షేక్ నన్ని గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతుంది. స్థానిక నాయకులు కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు దృష్టికి తీసుకు వచ్చారు.ఆయన స్పందించి ఆమెకు 5000 వెల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని చైర్మన్ చిట్టిబాబు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, కౌన్సిలర్ వాసు,అజయ్, దొడ్డాకుల వెంకటేశ్వరరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన బీసీ సంఘం.



**మచిలీపట్నం డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** వంట గ్యాస్ సిలిండర్లను కాటా పెట్టి ఇవ్వాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీకి, కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గతంలో వంట గ్యాస్ సిలిండర్ ను ఇంటి వద్ద డెలివరీ ఇచ్చే సమయంలో కాటా పెట్టి ఇచ్చేవారని తెలియజేశారు. కానీ ప్రస్తుతం ఈ పద్ధతి అమల్లో లేకపోవడం వల్ల వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన విమర్శించారు. కాబట్టి గతంలో మాదిరిగా వంట గ్యాస్ సిలిండర్ ను కాటా పెట్టి వినియోగదారునికి డెలివరీ ఇవ్వాలని ఆయన కలెక్టర్ బాలాజీకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జన్ను గోవిందు,నిక్కు రాధాకృష్ణ, అన్సారి, బెల్లంకొండ రవి, బోయిన రమేష్, ఎం.పవన్ తదితర బి.సి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వృద్ధుడు వద్ద ఎండ్రిన్ డబ్బా కలకలం.

**మచిలీపట్నం డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎండ్రిన్ డబ్బా తో మీకోసం కార్యక్రమం వస్తున్న వృద్ధుడిని పోలీసులు అడ్డుకున్నారు. మీకోసం గేటు వద్ద సెక్యూరిటీ పోలీసులు తనిఖీ చేస్తుండగా ఎండ్రిన్ డబ్బా దొరకటంతో డబ్బాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ వృద్ధుల నుండి పురుగుల మందు డబ్బా తీసుకురావడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఇలాంటివి మరల పునరావృతం కాకుండా వృద్ధుడిని హెచ్చరించారు. వృద్ధుడు తన సమస్యపై కలెక్టర్ వద్దకు వచ్చి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాలని వృద్ధుడు భావించినట్లు తెలుస్తోంది. ఈ ప్రయత్నాన్ని సెక్యూరిటీ పోలీసులు విఫలం చేశారు.

## చెత్త బుట్టల ఆటోను ప్రారంభించిన కలెక్టర్ డీకే బాలాజీ.



**మచిలీపట్నం డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** గ్రామాల్లో చెత్త సేకరణకు వివిధ రంగుల చెత్తబుట్టలతో ఈ ఆటోలు తోపుడుబండ్లను ఏర్పాటు చేశామని, తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ చెత్త సేకరణ ఈఆటోలు, తోపుడుబండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, డిపిఓ డా. జే అరుణ స్వయంగా ఈఆటోలను నడిపి అందరిని ఆకర్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 10 సూత్రాల అమలు ద్వారా వచ్చే 2047 సంవత్సరం నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీసిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. ఇందులో ఒక కీలకమైన సూత్రం స్వచ్ఛ ఆంధ్ర అని అంటూ ఇందులో భాగంగా ప్రతి పల్లెటూర్లోనూ వ్యర్థాల నిర్వహణ కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకెళున్నామన్నారు. ఇది చాలా శాస్త్రీయంగా ప్రభుత్వం చేపట్టిన ఒక మంచి కార్యక్రమం అన్నారు. జిల్లాలో 8 ఈ-ఆటోలు, 171 తోపుడు బండ్లను చెత్త సేకరణ కోసం గ్రామాలకు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలందరూ తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కలిగి వాటిని వేరుచేసి చెత్త సేకరణకు వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. ఇందుకోసం ప్రతి ఈ- ఆటోలోనూ, తోపుడుబండ్ల లోను వేరువేరు రంగులతో చెత్తబుట్టలు ఏర్పాటు చేశామన్నారు. అందులో ఆకుపచ్చ రంగు చెత్త బుట్టలో తడి చెత్త, ఎరుపు రంగు చెత్త బుట్టలో హానికర వస్తువులు, నీలం రంగు చెత్తబుట్టలో పొడి చెత్త వేయాలని కలెక్టర్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ డాక్టర్ జె అరుణ, డి ఎల్ పి ఓ రహంతుల్లా, ఏవో సీతారామయ్య పలువురు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాలాధారణ దీక్ష స్వాములకు అన్న ప్రసాద వితరణకు విరాళం



**పెనుగంచిప్రోలు, డిశంబర్ 29( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ దీక్ష స్వాములకు విరుముడి కార్యక్రమం ఫిబ్రవరి 1 తేదీన ఉదయం జరుగనుంది. అదే రోజు సాయంత్రం అమ్మ వారి కళ్యాణం జరుగనుంది. మాలాధారణ దీక్ష స్వాములకు అన్న ప్రసాద వితరణ కు ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నగరం, భవానిపురం వాస్తవ్యులు పోలిశెట్టి సందీప్ దీక్షా స్వాములకు జరుగు అన్న ప్రసాద వితరణకు విరాళముగా 20 క్వింటాళ్ల బియ్యం, ఒక క్వింటా కందిపప్పు, 90 కేజీల మంచి నూనె ఆలయ అధికారులకు అందజేశారు. వారికి ఆలయ అర్చకులు, వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేసినారు.

### వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన సాహితి ఫౌండేషన్



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి) :** డాక్టర్ జంపాల సాహితి 3వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ జంపాల సాహితి ఫౌండేషన్ చైర్మన్ జంపాల సీతారామయ్య, కుటుంబ సభ్యులు కాచవరం అమ్మానాన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆదివారం నూతన వస్త్రాలు,దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందరరేగా జంపాల మాట్లాడుతూ తన కుమార్తె డాక్టర్ సాహితి వర్ధంతి సందరరేగా ప్రతిఏటా సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముమ్మందు మరిన్ని సేవా కార్యక్రమాలు సాతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగిస్తామని చెప్పారు.

## గుడ్లవల్లేరు ఫార్మశీలో జాతీయ సదస్సు...



**గుడ్లవల్లేరు: డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** పిడోమిక్స్ వినూత్న పరిశోధనలు అంశంపై వి.వి.ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ గుడ్లవల్లేరులోని ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా మిచిగన్ వేన్ స్టేట్ యూనివర్సిటీ రిసెర్చ్ సైంటిస్ డాక్టర్ పి.గోవిందయ్య హాజరయ్యారు. సాంకేతికత ద్వారా ఫ్యాటీ యాసిడ్ ప్రొఫైలింగ్‌లో జరుగుతున్న వినూత్న పరిశోధనలు అనే అంశంపై విలువైన ఉపన్యాసం అందించారు. లిపిడోమిక్స్ రంగంలో ఈ ఆధునిక విశ్లేషణ పద్ధతుల ప్రాముఖ్యతను, ఔషధ పరిశోధన, ఆరోగ్య శాస్త్రాల్లో వాటి వినియోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ గోవిందయ్యను ఘనంగా సత్కరించి, మోమెంటో అందజేశారు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఆయన చేసిన పరిశోధనా సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ డి.లావణ్యతో పాటు కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ చొరవతో కోటిపల్లి రేవు పునః ప్రారంభం

### రేవు ప్రారంభించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం



**కె గంగవరం, డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ముఖ ద్వారమైన కోటిపల్లి రేవు ఎట్టకేలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో పునః ప్రారంభమైంది. సోమవారం కోటిపల్లి రేవు పంటును కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం రేవు నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. గోదావరి ఉధ ృతి, ఇతర సాంకేతిక కారణాలవల్ల రేవు రాకపోకలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ విషయమై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంబంధిత అధికారులతో చర్చించి రేవు పునః ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీంతో పూజలు నిర్వహించి కోటిపల్లి రేవును వాసంశెట్టి సత్యం ప్రారంభించారు. రేవు పున: ప్రారంభంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కు వెళ్లే వారు తక్కువ సమయంలోనే చేరుకోవచ్చు. హమ్మయ్య.. మంత్రి సుభాష్ చొరవుతో రేవు పునః ప్రారంభమైందంటూ స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రేవు నిర్వాహకులు రేవు శ్రీను, కర్రి చిట్టిబాబు, కంచుమర్తి బాబురావు, పెమ్మాడి సత్తిబాబు, రవ్వా భూషణం, వెంకటేష్ తడాల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిడి యు జి కె వై - జాబ్ మేళాలో 40 మంది ఎంపిక



**రామచంద్రపురం, డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా సోమవారం నిర్వహించిన 32వ జాబ్ మేళాలో ఉపాధి , వాసంశెట్టి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ నిమిత్తం 40 మంది అభ్యర్థులు వివిధ ట్రైనింగ్ ప్రోగ్రాంల కొరకు ఎంపికయ్యారు. ఎంపికైన వారందరికీ త్వరలోనే ఆయా శిక్షణ కేంద్రాల్లో ఉచిత భోజన వసతితో 90 రోజులపాటు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. ఈ జాబ్ మేళాలో సుమారు 8 మంది ట్రైనింగ్ పార్టనలు పాల్గొని రిటైల్, వెబ్ డెవలపర్,జనరల్ డ్యూటీ అసిస్టెంట్, రోడ్ సర్వే, హోం అప్లయెన్సెస్, మల్టీ స్కిల్ టెక్నీషియన్, ఎలక్ట్రికల్, ప్లంబర్ వంటి కోర్సుల కోసం కాకినాడ, రాజమండ్రి, సామర్లకోట ,ముమ్మిడివరం, మండపేట, అమలాపురం, వంటి సెంటర్లలో అభ్యర్థుల కొరకు ఎంపికలు చేయడం జరిగింది. ఎంపికైన వాళ్ళందరూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్టు డైరెక్టర్ రామ్ కుమార్, అలాగే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళలకు చిరుధాన్యాలపై అవగాహన



**కంకిపాడు/పెనమలూరు డిసెంబర్ (వార్తా ప్రభ, ప్రతినిధి)**కంకిపాడు మండలం, మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానమంత్రి క ృషి వికాస్ యోజన అధ్వరియంలోస్వయం సహాయక సంఘాలు మరియు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సభ్యులకు చిరుధాన్యాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా వాటి యొక్క విలువలు, వాటి పెంపకం, ఆరోగ్య సూచకలు, ఇంటి ఆవరణంలో కిచెన్ గార్డెన్స్ పెంపకం, రాగి లడ్డులు తయారీ మరియు పుట్టగొడుగుల పెంపకం మరియు వాటి విలువలు గురించి మహిళా రైతులకు మరియు మండల మహిళా సమాఖ్యలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క ృషి విజ్ఞాన కేంద్రం గంటసాల కమ్యూనిటీ హెల్త్ సైన్స్ సైంటిస్ట్ క ృష?వేణి , జిల్లా వనరుల కేంద్రం మచిలీపట్నం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కే జ్యోతి రమణి , అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కే శ్రీనివాసరావు , వ్యవసాయ శాఖ అధికారి బి పద్మజ , ఏపీఎం కంకిపాడు మాధవి , మండల వ్యవసాయ అధికారి కంకిపాడు ఉషారాణి , వ్యవసాయ విస్తరణ అధికారి భవాని , వాణి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం సందర్భంగా మద్యం విక్రయ సమయాల పొడిగింపుకు అనుమతి

**అమరావతి, డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి**నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలు, సేవల సమయాలను పొడిగించేందుకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి అనుమతి మంజూరు చేశారు. ఈ మేరకు ఎక్సైజ్ , ప్రొహిబిషన్ డైరెక్టర్ సమర్పించిన నివేదికను అనుసరించి నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రత్యేక అనుమతులను అనుసరించి ఏ4 మద్యం దుకాణాలు డిసెంబర్ 31, 2025, జనవరి 1, 2026 రాత్రుల్లో అర్ధరాత్రి 12.00 గంటల వరకు మద్యం విక్రయించవచ్చు. అలాగే 2బి (బార్లు), సి 1 (ఇన్-హౌస్), ఈపిఐ(ఈవెంట్ పర్మిట్), టీడీ1 (ఇన్-హౌస్) లైసెన్సులు కలిగిన ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థలు అర్ధరాత్రి ఒంటి గంట వరకు మద్యం విక్రయించడానికి, రెస్టారెంట్ సర్వీస్ లకు అనుమతి పొందాయి. గత ఏడాది నూతన సంవత్సరం సందర్భంగా అమలులో ఉన్న విధానానికి అనుగుణంగా ఈ సడలింపు ఇవ్వబడిందని ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా నాన్-డ్యూటీ పెయిడ్ మద్యం లేదా అక్రమ మద్యం విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. ఈ ఆదేశాల అమలుకు ఎక్సైజ్, ప్రొహిబిషన్ డైరెక్టర్, ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ లు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వులలో స్పష్టం చేసింది.

# నేడు షా బుఖారి బాబా దర్గా గంధం మహోత్సవం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లిలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గా 429వ గంధం మంగళవారం మహోత్సవం వైభవంగా జరుగనుంది. రైల్వే స్టేషన్ సెంటర్ లోని ముజావర్ల ఇంటి నుంచి మేళ తాళాలతో కొండపల్లి పురవీధుల్లో గంధం ఊరేగింపు కొనసాగి దర్గా వద్దకు చేరుతుంది. అనంతరం బాబా వారికి గంధం సమర్పించి భక్తులకు అందజేస్తారు. బుధవారం దీపారాధన (చిరాగా)తో ఉరుసు మహోత్సవాలు ముగుస్తాయి.

**భక్తులకు భారీ అన్నదానం** ఉరుసు మహోత్సవానికి వచ్చే భక్తులకు అన్నదానం చేయనున్నట్లు ఉరుసు మహోత్సవ కమిటీ చైర్మన్ అల్తాఫ్ బాబా తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ ఉరుసు మహోత్సవాలకు కులమతాలకతీతంగా భక్తులు హాజరై బాబా వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# హిందువులంతా ఏకం కావాలి

### శ్రీశ్రీశ్రీ భారతీనంద మహారాజ్ స్వామీజీ పిలుపు




**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 29, (వార్తా ప్రభ ప్రతినిధి):** హిందువులంతా ఏకం కావాలని వైజాగ్లోని ఓం భారత్ శక్తిపీఠంవ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ భారతీనంద మహారాజ్ స్వామీజీ ఉద్బోధించారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగాపంచ పరివర్తనాలు హిందూ సమాజంలోకి చేరేవిధంగా, కొంపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తానాజీ నగర్ లోని డాక్టర్ బిఆర్‌బస్తీలో నిర్వహించిన హిందూ సమ్మేళనానికి విచ్చేసిన ఆయన హిందువులంతా ఒకే కుటుంబంగా వుండాలని అన్నారు. అన్యమతస్తుల వలలో పడొద్దని, హిందూ మతాన్ని మించిన శక్తి ఏదీలేదని అన్నారు. హిందువులు ఐక్యంగా వుంటూకులాలకు అతీతంగా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ వల్లే భారతదేశంలో హిందూ మతంఉజ్వలంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఘోష్ ప్రాంత ప్రముఖ్ సత్యనారాయణజీ, ప్రముఖ వ్యాపారవేత్తచింతలపూడి పవన్ కుమార్, ప్రముఖ న్యాయవాది కనిశెట్టి విశాలి తదితరులు పాల్గొన్నారు. తొలుత బాలబాలికలు ప్రదర్శించినయుద్ధవిద్యలు, సాంస్క ృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు విరివిగా పాల్గొని హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయటం జరిగింది.

# పట్టపగలే చోరీకి పాల్పడిన యువతి.

### బుర్ఖా ధరించి చోరీ చేసిన వైనం.

**మచిలీపట్నం డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** మచిలీపట్నం సోమవారం మిట్ట మధ్యాహ్నం రెండు గంటల సమయంలో 10వ డివిజన్ సుకర్లాబాదులో గుర్తుతెలియని యువతి చోరీకి పాల్పడింది. ఇంటిలో ఎవరు లేని సమయం చూసి బురా ధరించిన యువతి చోరీకి పాల్పడినట్లు స్థానికులు వాపోతున్నారు. సేకరించిన సమాచారం ప్రకారం అబ్దుల్ నయుం భాష ,నూర్జహాన్ దంపతులు సుకర్లాబాద్ నందు ఓ ఇంట్లో నివాసం ఉంటున్నారు. భాష గోల్డ్ కవరింగ్ వర్క్స్ చేస్తూ ఉంటాడు. నూర్జహాన్ గ ృహిణి. సోమవారం నూర్జహాన్ ఓ కార్యక్రమం నిమిత్తం బయటకు వెళ్లారు. ఇంటికి జాగ్రత్తగా తాళాలు వేసి వెళ్ళింది. గుర్తుతెలియని ఓ యువతి బురా? ధరించి ఇంటి వెనుక నుండి ఇంట్లోకి ప్రవేశించి అల్మారా లో ఉన్న బీరువాతాళాలు తీసి బీరువాలో ఉన్న బంగారం, వెండి, చీరలు చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు. వీటి విలువ దాదాపు లక్ష రూపాయలు ఉంటుందని అంచన. ఈ మేరకు చిలకలపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధితురాలు తెలిపారు.

# అసెంబ్లీలో జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్.



**హైదరాబాద్, డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి**తెలంగాణలో ఇటీవల హైదరాబాద్ లో జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందారు. అయితే.. ఈ రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. జూబ్లిహిల్స్ ఎన్నికల్లో విజయం సాధించిన నవీన్ యాదవ్ తొలిసారి ప్రసంగించారు. ముఖ్యంగా జూబ్లిహిల్స్ పరిధిలోని పలు సమస్యలను సభ ముందుకు తీసుకొచ్చారు. తనపై నమ్మకం ఉంచి బరిలో నిలిపినందుకు అదే విధంగా భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు నవీన్ యాదవ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండా.. తన నియోజకవర్గంలోని డ్రైనేజీ, హైటెన్షన్ వైర్లు, విద్యాసంస్థల సమస్యలను ఆయన ప్రస్తావించారు. అదే విధంగా.. రెండేళ్ల క్రితం ముఖ్యమంత్రి అసెంబ్లీలో నా పేరును ప్రస్తావించారని.. ఇప్పుడు అదే సభలో ఆయనతో పాటు తోటి సభ్యుడిగా కూర్చోవడాన్ని అద ృష్టంగా, గౌరవంగా భావిస్తున్నట్లు నవీన్ యాదవ్ పేర్కొన్నారు. వర్షాలు కురిసిన ప్రతిసారీ క ృష్ణానగర్ ప్రాంతం జలమయమవుతోందని.. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం వల్ల సామాన్య ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. హైటెన్షన్ విద్యుత్ తీగల వల్ల ఇప్పటివరకు పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లైన్లను భూగర్భకేబుల్స్‌గా మార్చాలని కూడా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సభలో విజ్ఞప్తి చేశారు.

## జగన్ మెప్పు కోసం మాట్లాడడం పోతిన మహేష్ మాట్లాడ్డం సరికాదు!

### నమ్మి భాను ప్రకాష్ యాదవ్



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 29 : (వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మాజి బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ చిట్టినగర్ లో వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతిన మహేష్ పై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా నమ్మి భాను ప్రకాష్ మాట్లాడుతూ!గత ఆదివారం నాడు విజయవాడ అమ్మవారి గుడిలో గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మూడు గంటలపాటు విద్యుత్తు శాఖ వారు సరఫరాని నిలిపివేయడంతో రాష్ట్రంలో ఏ సంఘటన జరిగినా దానిని కూటమి ప్రభుత్వం నికి ఆపాదించే విధంగా విమర్శించి జగన్ దగ్గర మెప్పుకోసం పోతిన మహేష్ మాట్లాడుతున్నారన్నారు .గత నాలుగు సంవత్సరాల క్రితం అంటే అప్పటి వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దేవస్థానం అధికారులకు విద్యుత్ శాఖ వారికీ మధ్య ఉన్న నిర్లక్ష్య వైఖరి వల్లే ఆ మూడు గంటల పాటు విద్యుత్ నిల్పవేయడం జరిగిన రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద దేవాలయం అయినా అమ్మవారి గుడి సంఘటనను కూడా తన రాజకీయ లబ్ధి కోసం నిన్న పోతిన మహేష్ గారు ప్రెస్ మీట్ పెట్టి విమర్శించడం సరికాదన్నారు . అలాగే మీ ప్రభుత్వం లో రాష్ట్రంలో జరిగిన పలు సంఘటనలతో పాటు ఇదే అమ్మవారి గుడిలో జరిగిన వెండి సింహాల మాట మరిచారా అని ప్రశ్నించారు,ఇటీవల కాలంలో జరిగిన దసరా ఉత్సవాలు అలాగే భవాని భక్తుల ఇరుముడి కార్యక్రమాలకు లక్షలాదిమంది విచ్చేసిన వారందరికీ ఎటువంటి ఇబ్బంది కలగనివ్వకుండా కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేయడంతో ప్రజలు మెచ్చుకుంటున్నారని అక్కసుతో వారి పాలనలో నుంచి ఉన్న విషయాన్ని మా ప్రభుత్వం మీద కినెట్టేయాలనుకుంటున్నారని మండిపడ్డారు.

## భైరం చెరువుకు రక్షణ కవచం నిర్మించాలి

### ప్రజావాణిలో మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు విజ్ఞప్తి

### వేసవిలోనే యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలిబి హెచ్ఎండిఏ అధికారులకు వినతి.






**బాచుపల్లి, డిసెంబర్ 29, (వార్తాప్రభ) :** బాచుపల్లి పరిధిలోని భైరం చెరువు (పెద్ద చెరువు) ఆధునీకరణ, సుందరీకరణ పనులను హెచ్ఎండిఏ ద్వారా వేగవంతం చేయాలని, చెరువు కట్ట పటిష్టతకు తక్షణ చర్యలు చేపట్టాలని మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆమె అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత వర్షాకాలంలో భైరం చెరువు కట్ట తెగిపోవడంతో పరిసర ప్రాంతాల్లోని ఇళ్లు జలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. అప్పట్లో త ృటిలో ప్రాణ, ఆస్తి నష్టం తప్పిందని, ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా ఉండాలంటే ముందుస్తు చర్యలు చేపట్టాలని కోరారు. బండ్ నిర్మాణం, స్టోన్ పిచ్చింగ్, రాబోయే వర్షాకాలాన్ని ద ృష్టిలో ఉంచుకుని, ఈ వేసవిలోనే యుద్ధ ప్రాతిపదికన చెరువు చుట్టూ పటిష్టమైన బండ్ నిర్మించాలని, దానికి స్టోన్ పిచ్చింగ్ (రాళ్లతో పేర్చడం) ద్వారా రక్షణ కల్పించాలని సూచించారు. చెరువు యొక్క ఇన్-లెట్స్ (నీరు వచ్చే దారులు) అవుట్-లెట్స్ (నీరు వెళ్లే దారులు)ను ఎస్.ఎన్.డి.పి నాళాలకు అనుసంధానం చేయాలని కోరారు. తద్వారా అదనపు నీరు నివాస ప్రాంతాల మీదకు రాకుండా నేరుగా నాళాల ద్వారా వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు దాసి నాగరాజ, బీజేపీ జిల్లా నాయకులు రచ్చ చక్రధర్, ఇతర నాయకులు పాల్గొన్నారు. ప్రజల భద్రత ద ృష్ట్యా ప్రభుత్వం, హెచ్ఎండిఏ అధికారులు ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బాడీ బిల్డింగ్ లో బందరు యువకుడికి స్వర్ణం



**మచిలీపట్నం డిసెంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి** .ఆంధ్ర బాడీ బ్లిడింగ్ ఛాంపియన్‌షిప్ 2025 రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన బాడీ బ్లిడింగ్ పోటీలలో బందరు యువకుడు మొదటి స్థానంలో నిచి స్వర్ణ పథకం సాధించాడు. ఆదివారం శ్రీకాకుళం జిల్లా పలాస లో నిర్వహించిన బాడీ బ్లిడింగ్ పోటీలలో ఈ ఘనత సాధించాడు. మచిలీపట్నం మాచవరం కు చెందిన బిరం ప్రశాంత్ బాడీ బ్లిడింగ్ పోటీలలో స్వర్ణ పథకం సాధించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇతను గతంలో అనేక బాడీ బ్లిడింగ్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి పథకాలను సాధించాడు. న్యూ నవ్యాంధ్ర బాడీ బ్లిడింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బాడీ బ్లిడింగ్ కార్యక్రమంలో బీరం ప్రశాంత్ 65 కేజీల విభాగంలో మొదటి స్థానం సాధించి బంగారు పథకంలో కైవసం చేసుకున్నాడు. న్యూ నవ్యాంధ్ర ఫిట్నెస్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం, జనరల్ సెక్రెటరీ శ్రీనివాసరావు చేతుల మీదుగా గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ ను అందుకున్నారు.

## చేజర్ల లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

### చేజర్ల మండల ఎస్సై జె. తిరుమలరావు



**చేజర్ల డిసెంబర్ 29 (వార్తాప్రభ)** మండలంలో డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు వారు కఠిన ఆంక్షలు విధించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై తిరుమలరావు ఈ ఆంక్షలను ప్రకటించారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో డీజేలు మైకులు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధమని ఆయన స్పష్టం చేశారు. అలాగే రోడ్లపై కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించరాదని ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా గుంపులు గుంపులుగా తిరగకూడదని హెచ్చరించారు. ప్రత్యేకంగా రాత్రి సమయంలో అధిక శబ్దంతో వాహనాల్లో తిరగడం శబ్ద కాలుష్యానికి కారణమయ్యే కార్యక్రమాలు చేపట్టడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఈ ఆంక్షలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తిరుమలరావు హెచ్చరించారు. ప్రజలంతా పోలీసులకు సహకరించి నూతన సంవత్సరాన్ని శాంతియుతంగా సురక్షితంగా జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అభివ ృద్ధి సంక్షేమంతో ప్రజలకు సేవలు-ఎమ్మెల్యే బోడె



**పెనమలూరు, డిసెంబర్( వార్త ప్రభ, ప్రతినిధి)**పెనమలూరు మండలంలో పలు ప్రారంభత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న శాసనసభ్యులు బోడె ప్రసాద్. సుగాలి ఎస్సీ కాలనీలో 70 లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసిన వాటర్ ట్యాంకులను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ , 36 లక్షల రూపాయల నిధులు మంజూరు పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేవిధంగా యానాదుల కాలనీలో వెల్నెస్ సెంటర్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గారు మాట్లాడుతూ, పెనమలూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం 18 నెలల కాలంలో కోట్లాది రూపాయల అభివ ృద్ధి సంక్షేమంతో ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు, గత ప్రభుత్వం రైతులు ప్రజలను మౌలిక సదుపాయాలు లేమితో తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు అత్తయ్య వచ్చింది ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రహదారుల అభివ ృద్ధితో పాటుగా గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పన, సంక్షేమం, అమరావతి, పోలవరం, విశాఖ ఉక్క కర్మాగార పటిష్టత అంశాలతో ప్రజల మద్దతు పొందగలిగామన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు, ప్రజలందరూ నూతన సంవత్సరంలో అమరావతి నిర్మాణం ద్వారా పారిశ్రామిక సాంకేతిక అభివ ృద్ధితో పాటు యువతకు ఉద్యోగావకాశాలు రాబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు,తదితరులు,పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కారించండి



**పెనమలూరు డిసెంబర్ 29 వార్త ప్రభ ప్రతినిధి** 104 ఉద్యోగులు వారి యొక్క సమస్యలు పైన సోమవారం నాడు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కు వినతి పత్రం అందచేశారు. గ్రామీణ స్థాయిలో పేద ప్రజలకు బీపీ, షుగర్, అస్తమా, జనరల్, గర్భిణీలు, చిన్న పిల్లలుకు వంటి వారికీ పూర్తి స్థాయిలో వైద్యం అందిస్తున్న 104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రతా కలిపించాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని, భవ్య యాజమాన్యం యొక్క వేధింపులు నుండి రక్షణ కలిపించాలి ఎమ్మెల్యే కు విన్నవిచుకున్నారు. మీ యొక్క సమస్యలను ఉన్నత స్థాయి అధికారులతో మాటల్లాడి పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో 104 ఉద్యోగులు వెంకటేశ్వరావు, సురేష్, సుబ్బారావు, ప్రదీప్, రాజారావు, శ్రీ లక్ష్మి , కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# నవ్వులతో నిజాలతో లాంగ్ లైఫ్ కి వెల్కమ్







గుడివాడ మానవతా సంస్థలో ఆదివారం డిసెంబర్ 28 న డాక్టర్ పొట్లూరి వంశీ (శ్రీ రామ నర్సింగ్ హెూమ్)ను సత్కరించారు. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభకు దండమూడి సీతారామస్వామి అధ్యక్షులు. ఆ సభలో సీనియర్ సిటిజన్స్ ఎక్కువగా ఉన్నారు. దానితో రిటైర్ లైఫ్ హౌ టు మేక్ ఈజీ అని అందరికీ ఉపయోగపడే మాటలతో డా వంశీ నవ్వులు పూయించారు. వాటితోపాటు నిజాలు ఐడియాలు వడియాలు గా వడ్డించారు. రియల్ లైఫ్ లెసన్ బోధించారు. ఇది మనందరికీ ఓ గైడెడ్ ప్రాక్టీస్. వైద్య ప్రమాణాలు పెరగడంతో గతంలో 65 ఏళ్ళ సగటు ఆయుషు గల మనిషికి అది ఇప్పుడు భారత దేశంలో 75 కి పెరిగింది. అయితే మిజోరం మేఘాలయ లాంటి వెనుకబడిన ప్రాంతాలలో 55-60 ఏళ్ళు జీవన ప్రమాణాలు ఉంటే దక్షిణ భారతదేశంలో అది 85 ఏళ్ల దాకా ఉండడం గమనార్హం. ఇలా దేశ సగటు ఆయుషు 75 గా తీసుకోవాలి. 1995 లో సగటు ఆయుషు 65 ఏళ్ళే . ఈ 30 ఏళ్లలో అంటే 2025 నాటికి 75 కి పెరిగింది ??. అదే సింగపూర్, జపాన్, సౌత్ కొరియా లో 85 ఏళ్లకి పెరిగింది. ఇంతవరకు ఓకే. కానీ ప్రభుత్వాలు మాత్రం రిటైర్మెంట్ వయసు సరాసరి 60 ఏళ్ళకు నిర్ణయించడంతో రిటైర్ అయ్యాక 25 సంవత్సరాలు ఈ జీవితాన్ని ఎలా గడపాలో రెండు విధాలుగా ఆయన విభజించి వివరించారు. ఒకటి రిటైర్ కాబోతున్న వారికి. రెండు రిటైర్ అయిపోయిన వారికి. పూర్వం 60 ఏళ్ళకు రిటైర్మెంట్ జరిగితే ఇంకేముంది అంతా అయిపోయింది..మా ఉంటే 5-10 ఏళ్ళు బ్రతుకుతారు అనుకునే కాలం.. అలాగే రెండోది రిటైర్ అయిపోతే ఇక టెన్షన్స్ ఉండవు అని భావించే వారు. కానీ వాస్తవానికి ఉద్యోగంలో రిటైర్ అయినా జీవితంలో టెన్షన్స్ మాత్రం ఏమీ రిటైర్ అవ్వవు. అందుకే మనం పెళ్లికి ప్రిపేర్ అయినట్లు రిటైర్డ్ లైఫ్ కి ప్రిపేర్ కావాలి అంటారు డాక్టర్ వంశీ. రిటైర్ అవడంతో ఆఫీస్ బాస్ అయితే ఇప్పుడు లేరు. కానీ రిటైర్మెంట్ జీవితానికి ఇప్పుడు కొత్త బాస్ వచ్చారు. ఆ బాస్ పేరే భార్య. కాలేజీలో ఒక బాస్ ఒకరుంటారు... ఉద్యోగంలో రకరకాల బాస్ లుంటారు. వారంతా మారతారు. కానీ ఇక లైఫ్ లో ఎప్పటికీ మారని ఏకైక బాస్ మన భార్య. ఈ నిజాన్ని తెలివిగా జీర్ణించుకోవాలి. ఎందుకంటే ఇక ఈ కొత్త ఉద్యోగంలో నీకు ట్రాన్స్ఫర్స్ ఉండవు, గుర్తింపులు, అవార్డులు ఉండవు. విషయం ఏమిటంటే నీకు ఈ ఉద్యోగంలో రిటైర్మెంట్ కూడా ఉండదు.గతంలో మన ఆఫీస్ టైమింగ్స్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు. కానీ ఈ కొత్త బాస్ ఆఫీస్ లో భర్తగా 24ఐ 7 పని చేయాలి. నో ఛాన్స్ ఆఫ్ రెస్ట్. పైగా ఇది వర్క్ ఫ్రం హెూం. ఉద్యోగం ఆఫీస్ లో బాస్ ఎప్పుడో ఒకసారి మోనిటర్ చేసేవాడు. కానీ రిటైర్ అయిన తర్వాత ఇంట్లో ఉండే బాస్ 24 గంటలు నిన్ను మోనిటర్ చేస్తూనే ఉంటారు. ఆ బాస్ లా ఎదురు తిరిగితే ఇక్కడ వేరే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలుసుకోవాలి. కనుక ఈ బాస్ ని సంతృప్తి పరచాలంటే రెండు రూల్స్ ఖచ్చితంగా పాటిస్తే సుఖంగా ఉంటావు. రూల్ నెంబర్ ఒన్ ు ఇంట్లో ఉన్న బాస్ ను ""మీరెప్పుడూ రైట్ బాస్" అని చెప్పాలి.. రూల్ నెంబర్ 2" ఆ రైట్ బాస్ అని చెప్పటం ఎప్పుడూ మరిచిపోకూడదు. ఇక మనం సర్వీస్ లో ఉన్నప్పుడు భార్య చేసిన సేవలకు థ్యాంక్స్ చెప్పాలి అని అనుకోలేదు. కానీ ఇప్పుడు పొద్దున్నే కాఫీ ఇవ్వగానే ఒక థ్యాంక్స్ చెప్పాలి. ఆనాటి కృతజ్ఞతలన్నీ ఇప్పుడు తీర్చుకోవాలి. మధ్యాహ్నం భోజనం పెడితే మరోసారి థ్యాంక్స్ చెప్పాలి. రాత్రి భోజనానికి కూడా...ఒకవేళ నచ్చక పోయినా సరే మరోసారి థ్యాంక్స్ చెప్పాలి. ఆ తర్వాత నెమ్మదిగా ఇంకా బాగుంటే బాగుండేది అని నెమ్మదిగా చెప్పాలి. అలా చెప్పకపోతే ట్రబుల్ ఫేస్ చేయాలి. ఇక ఫైర్ మేనేజ్మెంట్.. ఉద్యోగంలో ఉండగా ఆమె పుట్టినరోజు మర్చిపోతే.. సారీ! ఆఫీస్ వత్తిడి అని చెప్పి తప్పించుకునే అవకాశం ఉంది. ఇప్పుడు లేదు. ఆమె పుట్టినరోజును జాగ్రత్తగా గుర్తుంచుకుని ఉదయమే గ్రీటింగ్స్ చెప్పాలి. ఇక పెళ్లిరోజు అసలు మర్చిపోకూడదు. అలాగే మన పిల్లలు పుట్టిన రోజులు, మనవళ్ళు, మనవరాళ్లు పుట్టినరోజులం ఉంటే రాసుకుని మరీ జాగ్రత్తగా చెప్పాలి. ఇక తర్వాత విషయం మనం ఉదయం నిద్రలేచే కారణం. జిమ్ కి వెళ్ళాలనో, వాకింగ్, స్విమ్మింగ్ షటిల్ ఏదీ లేకపోతే ఎలాగూ బాత్రూం కెళ్ళాలని లేస్తారు. కనుక హుషారుగా ఏదో ఒక మంచి స్పందనతో నిద్రలేవాలి. ఇక ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. 60 ఏళ్ళ వరకు ఏదోక ఉద్యోగం చేసి ఎంతో కొంత సంపాదించుకుంటాం. అది పదిలంగా ఉండాలంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యం ఉంటే అప్పుడు నీవు నీ డబ్బుతో గోవా ఎంజాయ్ చేయవచ్చు. ఆరోగ్యం నిర్లక్ష్యం చేస్తే హాస్పిటల్ వాళ్ళు నీ డబ్బు ఎంజాయ్ చేస్తారు.ప్రతి సంవత్సరం మాస్టర్ హెల్త్ చెకప్ చేయించుకోవాలి. మీరూ... వీలైతే మీ ఫ్యామిలీ కూడా సురక్షితంగా ఉండాలని చూసుకోండి. అందుకే రోజు ఎక్సర్సైజ్. అది ఉచితం. దానిని మానకుండా చేసుకోండి. కానీ వ్యాయామం లేకపోతే గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే హాస్పిటల్ అడ్మిషన్ ఫ్రీ కాదు. చాలా ప్రీమియం. కనుక హుషారుగా తప్పకుండా వ్యాయామం చేయాలి. మరో అంశం మీరు ఓపికగా ఉన్నప్పుడే చూడాలనుకున్న మంచి ఇష్టమైన ప్రదేశాలు వెళ్లి చూడండి. వీలైతే ఫ్యామిలీతో మంచి ప్రయాణాలు ఎంజాయ్ చేయండి. ఆ తర్వాత...ఆ తర్వాత.. చేయాలంటే డాక్టర్ పర్మిషన్ ఇవ్వరు. మీ ఆరోగ్యం సహకరించదు అని చెప్పే పరిస్థితి రాకుండా అన్నీ చూడండి. మనం ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలంటే మంచి సేవా సంస్థలలో చేరి సంతోషంగా సేవా కార్యక్రమాలు చేయవచ్చు. సాహిత్య సంస్థలు, మానవతా లాంటి, సైకిల్ క్లబ్ లాంటి, నవ్వుల పొదరిల్లు లాంటి సంస్థలో నలుగురిలో కలిసేందుకు ప్రయత్నించండి. అయితే ముఖ్యమైన సమస్య ఒకటి ఉంది. అదే అహంకారం లేని, గర్వం లేని, అహంభావం లేని జీవితాన్ని ఏర్పరుచుకోవడం. ఈగో ఫ్రీ జీవితం చాలా చాలా ముఖ్యం. మనం ఆఫీస్ లో ఉన్నప్పుడు మన సీట్ పవర్ ని బట్టి అంతా సెల్యూట్ కొడతారు. కానీ రిటైర్మెంట్ అయ్యాక మన ఆఫీస్ సెక్యూరిటీ గార్డు కూడా మనల్ని పట్టించుకోడు. ఈ నిజాన్ని జీర్ణించుకోవాలి. మనం రిటైర్ అయిన తరువాత సాధారణ వ్యక్తులం అని ఒప్పుకుని తీరాల్సిందే. అదే ఈగో ఫ్రీ జీవితం. గ్రౌండ్ రియాలిటీ కి వచ్చి మనం కామన్ మాన్ అని భావించాలి. అప్పుడే హాయిగా జీవిస్తాం. ఇప్పటి వరకు రిటైర్ కాబోతున్న వారు ఎలా సిద్ధమవ్వాలో చెప్పుకున్నాం. ఇక రిటైర్ అయిపోయాక ఎలా ఉండాలో తెలుసుకుందాం. రిటైర్మెంట్ అయిపోయిన జీవితానికి నాలుగు ఫేజ్ లుంటాయి. అంటే నాలుగు దశలు ఉంటాయి. ఒకటో దశ మనం ఎక్కువ సేపు పడుకుని ఇష్టమైనప్పుడు లేస్తాం. ఇది కొత్త స్వతంత్రం. ఇది ఒక సంవత్సరం ఉంటుంది. ఆ సంవత్సరం అయ్యాక మనం ఏం చేస్తున్నామో, ఏం చేయాలో అర్థంకాదు.బోర్ కొడుతుంది. ఇంట్రెస్ట్ పోతుంది. నేనేం చేయలేక పోతున్నానేమిటి అని బాధ బయలుదేరుతుంది. అప్పుడు మొదలవుతుంది రెండో దశ.

**ఈ రెండో దశలో ఐదు పెద్ద నష్టాలు ఉంటాయి..** మొదటిది.. ఒక రొటీన్ ఉండదు మనకి. పొద్దున్నే లేవడం ఆఫీస్ కి వెళ్ళడం, సాయంత్రం రావడం అదంతా ఉండదు.. రొటీన్ లాస్ అయిపోతాం. రెండో లాస్... నీకు ఐడింటిటీ పోతుంది. అంటే గుర్తింపు ఉండదు. నువ్వు ఆఫీస్ లో మేనేజర్ వి అయితే అందరూ మేనేజర్ గారు.. మేనేజర్ గారు.. ఎస్ ఐ... గారు అని పిలుస్తారు.. ఇప్పుడు ఆ గుర్తింపు లన్నీ ఆవిరైపోతాయి.మూడో లాస్...మన చుట్టూ ఉన్న మందీ మార్బలం ఇప్పుడు కనపడరు. మీరు దేముడు అనే రోజులు పోయాయి.నాలుగో లాస్... పవర్ మిస్ అవడం. అంతకు క్రితం మనల్ని చూడగానే మన పవర్ తో అడగకుండానే చకచకా అయిపోయిన పనులు ఇప్పుడు అడిగినా అవ్వవు. ఐదో లాస్... అసలు మన ప్రయోజనం ఏమిటో? మనం ఎందుకుంటున్నామో? తెలియదు...అనిపించే పరిస్థితి. ఇవన్నీ జరుగుతాయి అని మునుముందు గా మనం భావించం. ఏముంది అంతా మామూలుగానే ఉంటుంది అని అనుకుంటాం. కానీ ఎప్పుడైతే అన్నీ భిన్నంగా మారుతాయో... మనకు తెలియకుండానే మనం డిప్రెషన్ లోకి వెళ్లిపోతాం. ఆందోళన మొదలౌతుంది. భయం వేస్తుంది. అది కృంగుబాటుకు దారితీస్తుంది.అప్పుడు మూడో దశ మొదలౌతుంది. రెండో దశ లాస్ నుంచి బయటకు రావడానికి మనల్ని మనం బిజీ చేసుకుంటాం. కొత్త విషయాలు నేర్చుకోవడం ప్రారంభిస్తాం. లా కోర్సు చేయడం. ఎం.ఏ. సైకాలజీ చదవడం. అయితే మనలో వయసైపోయిన నిజాన్ని జీర్ణించుకోవాలి. ఆ కోర్సుల్లో పెద్దగా రాణించడం రాణించలేకపోవడం ఒక్కటే. కానీ ఆ ప్రయత్నం చేయకపోతే మళ్ళీ రెండో దశ లోకి వెళ్లిపోతాం. డిప్రెషన్ లో కూరుకుపోతాం.

**ఆ పరిస్థితుల్లో వచ్చేదే నాలుగో దశ..** ఈ దశలో మనం సక్సెస్ సాధించడం ఏదైనా విజయం అందుకోవడం ద్వారా మనం కోల్పోయిన ఆనందం, లాస్ లు అన్నీ తిరిగి అనుభవించవచ్చు. అది ఎలా అంటే... సమాజానికి, ఇతరులకు సేవ చేయడం ద్వారా. కేవలం సేవ యే మన లక్ష్యం. ఉదాహరణకు మానవతా సంస్థ లో చేరి ఒక పదవీ బాధ్యత స్వీకరించడం ద్వారా... నువ్వు కోల్పోయిన మొదటి లాస్... రొటీన్... అది తిరిగి వస్తుంది. సేవా భావంతో బాధ్యతగా పనిలో నిమగ్నమవ్వడంతో నీకొక ప్రయోజనం కూడా వచ్చింది. అలాగే పదవిలో నీ చుట్టూ మళ్ళీ మనుషులు చేరారు...గౌరవం మొదలైంది...నలుగురితో కలిసి ఒక మంచి పనికోసం ప్రయత్నం ప్రారంభించడంతో మళ్ళీ పవర్ స్టార్ట్ అయింది. ఒకరొకరుగా అంటే వ్యక్తిగా చేయలేని పనులు బృందంగా ఏర్పడి చేయడం వల్ల తిరిగి శక్తిమంతులుగా మారాం.

అలా మరో అందమైన ప్రపంచం వస్తుంది . మళ్ళీ మన జీవితం సుఖంగా బిజీగా గౌరవంగా మారుతుంది. నువ్వెంత నిజాయితీగా సేవ చేస్తూ...నీ అవసరం ఈ సమాజానికి ఉందనే విషయం ప్రపంచానికి తెలియపరుస్తూ టైర్ లేని రిటైర్ జీవితాన్ని ఆరోగ్యంగా ఆనందంగా బాస్ లా మళ్ళీ అనుభవించండి. అంటూ డా. వంశీ తనదైన శైలిలో నవ్వులు కురిపించారు.



**ఓకే.. మీకు కూడా గుడ్ లక్..**

**-డా ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది),గుడివాడ**

## రాష్ట్రస్థాయిలో అభినందనలు అందుకున్న కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ..



**గుడివాడ,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** కళింగ సామాజిక వర్గం సంక్షేమం, అభివృద్ధి కోసం సంఘీయులందరూ ఐక్యంగా ముందుకు సాగాలనీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల గ్రామంలో జరిగిన కళింగ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం వైభవంగా జరిగింది. వివిధ రంగాల్లో స్థిరపడిన జిల్లాతో పాటు ఇతర జిల్లా రాష్ట్రాల్లో ఉన్న సామాజిక వర్గంకు చెందిన వేలాది మంది ఈ కార్యక్రమానికి హాజరై సందడిగా గడిపారు. ఉన్నతస్థాయికి చేరుకున్న వారు మిగిలిన వారికి చేయూత నిచ్చి కలసి మెలసి ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా కళింగ ఐక్య సేవా సంఘ అధ్యక్షులు మరియు రాజకీయ నాయకులు కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు కృష్ణాజిల్లాలోని కళింగ కుటుంబ సభ్యుల నుండి ఒక రాజకీయ నాయకుడిగా, సామాజిక సేవకుడిగా స్వశక్తితో మంచి గుర్తింపు తెచ్చుకోవడం కళింగ కుటుంబ సభ్యులుగా గర్వకారణంగా ఉందని కళింగ పెద్దలు తెలియజేశారు. జిల్లాలో మజ్జాడ నాగరాజు కమ్యూనిటీకి మరియు రాజకీయ రంగంలో మరింత మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ.. ప్రముఖులు మజ్జాడ నాగరాజుని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కృష్ణా జిల్లా, ఏలూరు పశ్చిమ గోదావరి ఎన్టీఆర్ జిల్లాల నుండి వేలాది సంఖ్యలో కళింగ కుటుంబ సభ్యులు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో మాంటిస్సోరి ఇం.మీ. విద్యార్థి ప్రతిభ



**గుడివాడ,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :**ఈనెల 23, 24 తేదిలలో పోరంకి మురళీ రిసార్ట్స్ నందు స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ 2025-26 లో మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్. అశ్విన్ కుమార్ (8వ తరగతి) పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి 2026 జనవరిలో జరిగే 'దక్షణ భారత సైన్స్ ఫెయిర్'కు ఎంపికైనాడు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మీఓ బి. బాలాజీ పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి. పద్మావతి, గైడ్ టీచర్ ఏ రఖీబ్ లను అలాగే అశ్విన్ కుమార్‌ను శాలువా, జ్ఞాపికలతో సత్కరించి పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎం. శ్రీనివాస్, మహిళా సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్త ఏడాదిలో గుడివాడకు మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు రానున్నాయి..

### -గుల్జార్ చౌక్ మసీద్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాము..





**గుడివాడ,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** ప్రజలతో మనందరం కలిసి ఐక్యతతో ముందుకు సాగుతూ గుడివాడ అభివృద్ధిని సాధించుకుందామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. కొత్త సంవత్సరంలో గుడివాడ అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులు రానున్నట్లు పేర్కొన్న ఎమ్మెల్యే విభజన రాజకీయాలతో వచ్చే ప్రయోజనాలు నాకనవసరమని స్పష్టం చేశారు. గుడివాడ పట్టణం మేదర్ బజార్ రోడ్డులో రూ.75 లక్షల నీధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న గుల్జార్ చౌక్ మసీద్ కాంప్లెక్స్ భవనాన్ని మైనార్టీ పెద్దలు.. కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ దుకాణదారులు ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపారు. ఏడేళ్లుగా ఎవరూ పట్టించుకోని తమ సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదాలు చెప్పారు. తరువాత సభ వేదికపై మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం మైనార్టీ పెద్దలు.. ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులను సత్కరించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సభ వేదికపై ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. గత పాలకుల ద్వంద విధానాలతో టిడిపి ప్రభుత్వంలో ప్రారంభమైన మసీద్ భవన నిర్మాణాన్ని, అడ్డుకున్నారన్నారు. అసంపూర్తిగా ఉన్న భవనాన్ని, కూటమిపాలనలో పూర్తి చేసి నేడు ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. విభజన రాజకీయాలతో గత పాలకులు చిన్న చిన్న విషయాలను పెద్దవి చేస్తూ రాజకీయ లబ్ధి పొందారని.. నాకు అలాంటి రాజకీయాలు అవసరం లేదని పేర్కొన్నారు. ఒక పూట కూర్చుంటే అయిపోయో కాంప్లెక్స్ సమస్యను పరిష్కరించడానికి, గత పాలకులు కనీస చర్యలు తీసుకోలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో సమస్యను పరిష్కరించడమే కాక 28 దుకాణాల కాంప్లెక్స్ భవన నిర్మాణాన్ని పూర్తి చేశామన్నారు. మైనార్టీ సోదరులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత నాదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర్ రావు, గుల్జార్ చౌక్ మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ ఇబ్రహీం, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మసీదు కమిటీ ఉపాధ్యక్షుడు జమాల్ సాహెబ్, కార్యదర్శి మహమ్మద్ సర్తాజ్ భాషా, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరు జగన్మోహన్రావు, షేక్ మౌలాలి, షేక్ సర్కార్, మజ్జాడ నాగరాజు, షేక్ జానీ, షేక్ ముజాహిద్, అబ్దుల్ మున్వర్, మహమ్మద్ రఫీ, సయ్యద్ గఫార్, సయ్యద్ జబీన్, గోకవరపు సునీల్, పట్టపు చిన్న, ముస్లిం మత పెద్దలు, టిడిపి మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## 2025@టీడీపీలో బెస్ట్ లీడర్స్ వీళ్లే...!



**అమరావతి, డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** 2025లో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో ప్రధాన భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై క్షేత్రస్థాయిలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలల్లో పాలనాపరమైన సర్దుబాట్లకే సమయం సరిపోయినా, చివరి మూడు నెలల్లో పలువురు ఎమ్మెల్యేలు ప్రజలకు చేరువ కావడంలో, పెండింగ్ సమస్యల పరిష్కారంలో విశేషమైన చొరవ చూపారు. అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న నేతలు కొందరు ఉన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్. రాజు సామాన్య కార్యకర్త స్థాయి నుంచి వచ్చిన ఆయన, ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ "పీపుల్స్ ఎమ్మెల్యే"గా గుర్తింపు పొందారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు మహిళా నాయకురాలిగా నియోజకవర్గ సమస్యలపై పట్టు సాధించారు. ప్రత్యర్థుల విమర్శలను ధీటుగా ఎదుర్కొంటూనే అభివృద్ధిపై దృష్టి పెట్టారు. వెనిగండ్ల రాము గుడివాడలో సుదీర్ఘకాలం పెండింగ్లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించడంలోనూ, నియోజకవర్గంలో పార్టీ పట్టును పెంచడంలోనూ సఫలమయ్యారు. వేగేశ్న నరేంద్ర వర్మ బాపట్లలో మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రజల సమస్యలకు తక్షణ స్పందన ఇవ్వడంలో ముందున్నారు. గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే మాధవి కూడా ప్రజలకు చేరువ కావడంలో ముందున్నారు. ముఖ్యంగా నగరం ఎదుర్కొంటున్న డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యలపై ఆమె ప్రత్యేక దృష్టి సారించారు. దెందులూరులో చింతమనేని ప్రభాకర్ తనదైన శైలిలో ప్రజల్లో ఉత్సాహం నింపుతున్నారు. రాజమండ్రి సిటీ - రూరల్ ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి తమ అనుభవంతో నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన గ్రౌండ్ లెవల్లో బలమైన పట్టును ప్రదర్శిస్తున్నారు. విశాఖ తూర్పులో వెలగపూడి రామకృష్ణబాబు నిరంతరం ప్రజల్లో ఉంటూ పట్టును మరింత పెంచుకుంటున్నారు. 2025 ద్వితీయార్థంలో ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడటానికి ముఖ్యంగా చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ నిరంతరం చేస్తున్న సమీక్షలే కారణమని చెప్పాలి. ప్రతీ ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో "ప్రజల వద్దకు పాలన" తీసుకెళ్లాలనే నిబంధనను కఠినంగా అమలు చేయడంతో, గతంలో స్తబ్దుగా ఉన్న నేతలు కూడా ఇప్పుడు యాక్టివ్ అయ్యారు. ఫైనల్గా 2025లో టీడీపీ ఎమ్మెల్యేలు కేవలం అధికారానికే పరిమితం కాకుండా, ప్రజలతో మమేకం కావడానికి ప్రయత్నిస్తున్నారు. రాబోయే కాలంలో ఈ జోష్ ఎంతవరకు కొనసాగుతుందో చూడాలి.

## బీసీ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘానికి గుడివాడ బీసీ ఐక్యవేదిక మద్దతు..



**గుడివాడ,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** ఆల్ ఏపీ బీసీ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జనవరి నాల్గో తేదిన (ఆదివారం) ఉదయం 10 గంటలకు, విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రమునందు, అమరావతి ఉద్యోగుల మహాసభ జరుగును. ఈ కార్యక్రమానికి కృష్ణాజిల్లా బిసి ఉద్యోగుల సంఘం ఆహ్వానం మేరకు గుడివాడ నియోజకవర్గ బీసీ ఐక్యవేదిక తరపున పూర్తి మద్దతు తెలియజేస్తూ బీసీ ఐక్యవేదిక నాయకులు మరియు కృష్ణాజిల్లా బిసి ఉద్యోగ సంఘ నాయకులతో కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక నాయకులు కొలుసు రాజా లోయ శివాజీ వసంతవాడ దుర్గారావు బోయిన సోమశేఖర్ రావు అర్నపల్లి పాండు ఎమ్మార్ మోహన్ రావు మూడెడ్ల శ్రీధర్ కృష్ణాజిల్లా ఉద్యోగ సంఘ నాయకులు కనుమూరి ఆంజనేయ ప్రసాద్ నేలపాల సుబ్రహ్మణ్యేశ్వర రావు కరేటి నాగరాజు మల్లవల్లి అమ్మన్న బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా బిసి ఉద్యోగ సంఘ నాయకులు, బీసీ కుల సంఘ నాయకులు, బిసి మహిళా, యువజన నాయకులు యావన్మంది ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. కార్యక్రమానికి విజయవాడ వెళ్ళుటకు జనవరి 4వ తేదీ ఉదయం 8 గంటలకు, గుడివాడ మెయిన్ రోడ్ లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గారి విగ్రహాల నుంచి బస్సులు బయలుదేరును. అందరూ ఇక్కడికి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## రోటేరియన్సుకు స్ఫూర్తిదాయకం పూర్ణచంద్రరావు సేవలు..



**గుడివాడ,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** దివంగత రోటేరియన్ జి.వి. పూర్ణచంద్రరావు వర్ధంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్మరణ సభ ఆదివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోటరీ సభ్యులు, వాకర్స్ గ్రూపు సభ్యులు, ఇంకా ఐఎంఏ సభ్యులు మరియు స్పందన సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై పూర్ణచంద్రరావుకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు ప్రసంగిస్తూ.. జి. వి. పూర్ణచంద్రరావు రోటరీ సేవలు, సామాజిక కార్యక్రమాలు, విద్యారంగానికి చేసిన విశేష సేవలను కొనియాడారు. అలాగే బాబు శ్రీకర్ సభలో ప్రసంగించి, తన తండ్రి సేవా భావం, విలువలు మరియు రోటరీ పట్ల ఉన్న నిబద్ధతను హృదయపూర్వకంగా గుర్తు చేశారు. ఈ సంస్మరణ సభ పూర్ణచంద్రరావు సేవా జీవితం రోటరీ సభ్యులకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని మరోసారి స్పష్టం చేసింది.

# వైసీపీ అజెండాను మోస్తున్న చలమాల

### -కృష్ణ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన అనాసాగరం కూటమినేతలు



**నందిగామ,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** స్వర్గీయ వంగవీటి మోహనరంగా పై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు అభిమానం లేదని అనాసాగరం గ్రామానికి చెందిన చలమాల కృష్ణ వ్యాఖ్యలు చేయడం అతని అవివేకానికి నిదర్శనమని ఆ గ్రామ కూటమి నాయకులు విమర్శించారు.సోమవారం స్థానిక శాసనసభ్యురాలు కార్యాలయంలో జరిగిన అనాసాగరం గ్రామానికి చెందిన కూటమి నాయకుల సమావేశంలో ఇటీవల చలమల కృష్ణ తెలుగుదేశం పార్టీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలమల వ్యాఖ్యలను చూస్తుంటే వైసీపీ ఎజెండాను మోస్తున్నట్టుగా ఉందని మండిపడ్డారు.మూడు పార్టీల కూటమి ధర్మం మేరకు అధిష్టాన నిర్ణయాలు జరుగుతాయన్న విషయం చలమల కృష్ణ విస్మరించారని వారు హేళన చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే పార్టీ వేదికగా నియోజకవర్గం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమక్షంలో చర్చించి పరిష్కారం పొందాలని వారు హితవు పలికారు. చలమాల కృష్ణ చేస్తున్న ఊహ జనిత ఆలోచనలను మానుకొని పార్టీ చేబడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలలో కలిసి రావాలని వారు కోరారు. లేనిపక్షంలో పార్టీకి వ్యతిరేక చర్యలను చేపడితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారి సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ 20వ వార్డు ఇన్చార్జి దుగ్గిదేవి గోపికృష్ణ,వార్డు కౌన్సిలర్ తాటి వెంకటకృష్ణ, జనసేన పార్టీ నాయకులు తాటి శివకృష్ణ, రామిరెడ్డి, వీరబాబు, కర్రి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ని అడ్డుకుంటున్న వై, సి, పి, నాయకులు

● సుమారు. రూ.50కోట్లతో నూజివీడు పట్టణ అభివృద్ధి ● నూజివీడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సి, ఎచ్, దుర్గాప్రసాద్ ● మున్సిపల్ వైస్, ఛైర్మన్ పి.సత్యన్నారాయణ



**నూజివీడు,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** గత వారం రోజుల నుండి అసత్య ప్రచారం చేస్తున్న వై, సి, పి, నాయకులను ఖండిస్తూ నూజివీడు మంత్రివర్యుల కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించిన తెలుగుదే శం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ మండల తెలుగు దేశం అధ్యక్షులు మరియు పట్టణ తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సి, ఎచ్, దుర్గాప్రసాదు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేసిన టీడ్ కో ఇళ్ళు పేదలకు ఇవ్వకుండా రొడ్డున పడేసింది మీరేనని దుయ్యబట్టారు.గతంలో పేకాట శిబిరాలు నిర్వహించింది మీరేనని గుర్తుచేశారు. అభివృద్ధిని ఓర్వలేక తప్పుడు ప్రసారం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పట్టణంలో సుమారు. రూ.50 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. గతంలో మేమే ట్రిబుల్ ఐ టి, తెచ్చామని చెప్పుకొనే మీరు నియోజకవర్గంలో ఎవరికి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు తెలియజేయాలని ప్రశ్నించారు. ఆర్ బి, రోడ్లు, సి, సి, రోడ్లు, మరియు మొగల్ చెరువు గట్టు అభివృద్ధికి కృషి చేస్తోంది మేము మా మంత్రివర్యులు అన్నారు. పేకాట మేమే ఆడిస్తే మేము ఎందుకు రైడింగ్ చేయించుకుంటాము ఆ మాత్రం మీకు జ్ఞానం లేదా అని ప్రశ్నించారు. మంత్రికి సంబంధం లేదని ఉంటే ఎస్, పి, రైడింగ్ ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పి, సత్యనారాయణ మాట్లాడుతూ 14వ ఫైనాన్స్ తో నూజివీడు అభివృద్ధి కూటమి ప్రభుత్వంలో దూసుకు పోతుందన్నారు.గత ప్రభుత్వం 14వ ఫైనాన్స్ నిధులు వాడుకోక నిధులు వెనక్కి పంపిన చరిత్ర మీదని దుయ్యబట్టారు. నూజివీడు వీడు పట్టణ అభివృద్ధి కోసరం సుమారు. రూ.10 కోట్లు కేటాయించి 32 వార్డులో అభివృద్ధి చేసిన ఘనత మంత్రివర్యులు కొలుసు పార్థసారధిది అన్నారు. మా నాయకులు పేకాట జూదానికి పూర్తి విరుద్ధం అని జూదం మేమే నిర్వవిస్తే మేమే రైడింగ్ చేసుకోము కదా అని అన్నారు. నూజివీడు పట్టణ అభివృద్ధి కి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఒక ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.ట్రిబుల్ ఐ, టి, ద్వారా మీ నాయకులకు తప్ప ఒక్క కార్యకర్తకు ప్రయోజనం లేదన్నారు. ముసునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి, రఘు మాట్లాడు తూ వై, సి, పి,నాయకులు అభివృద్ధి ని అడ్డుకోవడం దారుణమన్నారు. గత ప్రభుత్వం లో ముసునూరు మండలంలో నిత్యం జూదం జరిగేదని మేము మీలా మాజీ శాసనసభ్యులకు అంట గట్టలేదన్నారు.ఇది మా నాయకుడికి అంట గట్టడం దుర్మార్గపు చర్యఅన్నారు. గ్రా,గ్రా, పేకాట శిబిరం పై రైడ్ చేయడం మా మంత్రివర్యులు కొలుసు పార్థసారధి కి తెలియదు కాబట్టే తెలిదన్నారు.మా నాయకులు జూదం ఆడితే మేమే రైడింగ్ ఆపేవారము కదా దీన్ని బట్టే తెలుస్తుంది మాకు సంబంధం లేదని అర్థం చేసుకోవాలని అన్నారు.నూజివీడు నియోజకవర్గ అభివృద్ధిలో కుల, మత ప్రాంతాలకు అతీతంగా మంత్రివర్యులు అభివృద్ధి చేస్తున్నారన్నారు. సుమారు. రూ 50 కోట్లతో మా మండలంలో ఆర్ బి, డ్రైనేజి,జల్జీవన్ మిషన్ ద్వారా ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాలు సుమారు. రూ.50 కోట్లతో చేపట్టామని చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. నూజివీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మంత్రి కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో సుమారు. రూ.100 కోట్లతో నూజివీడు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అది చూసి ఓర్వలేక వై, సి, పి, నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. లేని పోని బురద జల్లడం సిగ్గు చేటు అన్నారు. గత ప్రభుత్వం లో 15వ ఫైనాన్స్ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం చేతకాలేదని కూటమి ప్రభుత్వంలో 15వ ఫైనాన్స్ నిధులతో పంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని తెలిపారు. ఆగిరపల్లి మండల తెలుగుదేశం అధ్యక్షులు ఎన్, వేణు మాట్లాడుతూ గతంలో పేకాట మట్టి మాఫియా చేసి తోటపల్లి మైనింగ్ అక్రమ రవాణా కేసులో రూ.3.10.కోట్ల ఫెనాల్టీ కట్టింది మీరు కదా అని గుర్తుచేశారు. మా మంత్రివర్యులు కొలుసు పార్థసారధి సుమారు. రూ.50 కోట్లతో ఆగిరపల్లి మండల అభివృద్ధి కి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. మరియు లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆలయ అభివృద్ధి కి రూ.6 కోట్లు, ఘాట్ రోడ్డు కు రూ.3కోట్లు ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాలతో శర వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆగిరపల్లి మండలం పై బురద జల్లడం మంచిది కాదని అన్నారు. చాట్రాయి మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మా మండలం నాటు సారా, కల్తీ మద్యం విచ్చల విడిగా వుండేదని తద్వారా ప్రజల ఆరోగ్య పూర్తిగా చేడి అనారోగ్యంతో ప్రాణాలు పోయేవని దుయ్యబట్టారు.కూటమి ప్రభుత్వం నమ్మకంతో బహుళ జాతి సంస్థలు సుమారు. రూ.16 లక్షల కోట్లతో అనేక పరిశ్రమలు స్థాపించాయని తద్వారా లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ప్రసారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణే విజయానికి పునాది.. నిరూపించిన విద్యావికాస్ విద్యార్థులు..

● విద్యావికాస్ లో ఘనంగా 10వ తరగతి విద్యార్థుల ఫేర్ వెల్ వేడుకలు..





**గుడివాడ,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** విద్యావికాస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు అత్యంత వైభవంగా మరియు భావోద్వేగభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యాసంస్థ శ్రీ జ్యోతి పాలిటెక్నిక్ కాలేజీ ఫౌండర్ సూరపనేని వెంకట రమణ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు క్రమశిక్షణ, అంకితభావం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యావికాస్ స్కూల్ విద్యార్థులను కేవలం ర్యాంకుల కోసమే కాకుండా, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతోందని అభినం దించారు. పాఠశాల డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో తమ విద్యార్థులు సాధించిన అద్భుత ఫలితాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అత్యధికంగా 590 మార్కులతో పాటు 10 మంది 550 పైబడి సాధించారని, 100% ఉత్తీర్ణతతో అందరూ ఫస్ట్ క్లాసు లో పాస్ అయ్యారని అన్నారు. హై స్కూల్ హెచ్.ఎం చాట్రగడ్డ నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి బ్యాచ్ అద్భుతమైన ప్రతిభ కలిగినదని కొనియాడారు. ప్రైమరీ హెడ్ మాస్టర్ పి. ఆశీర్వాదం మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి, పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో పాల్గొన్న విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, విద్యావికాస్ తమకు రెండో ఇల్లు అని, ఇక్కడి హాస్టల్ వసతి మరియు ఉపాధ్యాయుల ప్రోత్సాహం మరువలేనిదని కన్నీటి పర్యంతమయ్యారు. ఒక తండ్రిగా తన ముగ్గురు కుమార్తెలను ఇక్కడే చదివించానని, డైరెక్టర్ మానవీయ దృక్పథం, స్కూల్ క్రమశిక్షణే తమ పిల్లల విజయానికి కారణమని ఒక తండ్రి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# టిపిసిసి చీఫ్ గౌడ్ కు వినతి పత్రం అందించిన బి. సి .నేత భేరి



**హైదరాబాద్, డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** దామాషా పద్ధతిలో బీసీలకు వాటాతో పాటు రాబోయే ఎన్నికలలో బీసీలకే బీసీ సీట్లు కేటాయించాలని బిసి నేత రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ డిమాండ్ చేస్తున్నారు. రాబోయే ఎంపిటిసి జెడ్పిటిసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ కౌన్సిలర్స్ చైర్మన్లు బీసీలకు ఎన్నికలలో దామాషా ప్రకారం గ్రామీణ పట్టణ స్థాయిలో బీసీలకే సీట్లు కేటాయించాలని. ఎక్కువ జనాభా ఉన్న బీసీలకే పట్టం కట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్రర్ యాదవ్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీ వాట కోసం ఎన్నికలలో బీసీలకే సీట్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఇలాంటి విషయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బేరి సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా విద్యార్థి సంఘం నాయకులు నిరంజన్ యాదవ్, సందీప్ యాదవ్, కృష్ణ గౌడ్, రమేష్ ముదిరాజ్, పద్మశాలి సంఘం అశోక్, నాయి బ్రాహ్మణ సంఘం సాయిలు, రజక సంఘం కిషోర్, లెనిన్ యాదవ్, శశాంక్ యాదవ్, క్రాంతి కుమార్, సంతోష్ కుమార్, సంపత్ కుమార్ యాదవ్, యాదవ్ సంఘం బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ తో అడ్వాన్సుడ్ హ్యాపీ న్యూ ఇయర్ చెప్పాలన్న మండల పార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు



**విస్సన్నపేట,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ఆదేశానుసారం డిసెంబర్ 31వ తేదీన జరిగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గ్రామ మండల పరిధిలో నామినేటెడ్ పోస్టులలో ఉన్న వారందరూ పాల్గొనాలని సుబ్బారావు పార్టీ క్యాడర్ కు విజ్ఞప్తి చేశారు. వికలాంగ వృద్ధాప్య వితంతు చేనేత గీతా డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులు తలసేమియా వ్యాధిగ్రస్తులు పక్షవాత పీడితులు కిడ్నీ వ్యాధిగ్రస్తులు తదితర పింఛన్లను అందిస్తూ మన చంద్రన్న అందజేయమన్న ముందస్తు పింఛన్లని తెలియజేస్తూ అడ్వాన్సుడు హ్యాపీ న్యూ ఇయర్ అని ఆప్యాయంగా చెప్పాలన్నారు.

# శ్రీ వాసవి మాత ఆలయానికి లక్ష రూపాయల విరాళం

### -ఆలయ కమిటీకి చెక్కు అందజేసిన తమన వీరభద్రరావు కుటుంబ సభ్యులు



**కిర్లంపూడి,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** కిర్లంపూడి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మ వారి ఆలయానికి ఆలయ కమిటీ గౌరవ సలహాదారు తమ్మన వీరభద్ర రావు లక్ష రూపాయలు విరాళం అందజేశారు.ఆయన భార్య స్వర్గీయ సూర్యకాంతం పేరున ఆలయంలో నిత్య ధూప దీప నైవేద్యాల కొరకు లక్ష రూపాయల చెక్కును ఆలయ కమిటీకి తన కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సొమ్మును బ్యాంకులో డిపాజిట్ చేసి దానిపై ప్రతి నెలా వచ్చే వడ్డీని ఆలయ నిర్వహణకు ఉపయోగించాలని కమిటీ వారికి సూచించారు. ఆలయ నిర్వహణకు పెద్ద మనసుతో లక్ష రూపాయలు విరాళం ప్రకటించిన తమ్మన వీరభద్రరావుకు వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించే ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పేర్ల వాసు,ఓబ్బిలి శెట్టి బద్రీ , పిరాట్ల రాంబాబు, పిరాట్ల రామకృష్ణ, పేర్ల నాగబాబు ఉన్నారు.

# వైభవంగా జరిగిన మూల్పూరు వెంకటరత్నం 90 వ జన్మదినోత్సవ వేడుకలు



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు,కృష్ణా జిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షులు,తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు కు అత్యంత సన్నిహితులు మూల్పూరు వెంకటరత్నం ( మునసబు గారు ) 90 వ జన్మదినోత్సవ వేడుకలు హనుమాన్ జంక్షన్ లోని రాయలహంపి కళ్యాణ మంటపం లో ఆదివారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు. జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు అభిమానులు హాజరై మునసబు గారి ఆశీర్వాదం అందుకున్నారు.ఒక జన్మదినోత్సవానికి వేలాదిమంది అభిమానులు హాజరై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ముందుగా హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ అభయాంజనేయ స్వామిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాయలహంపి లో జరిగిన జన్మదిన వేడుకల్లో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మచిలీపట్నం పార్లమెంట్ మాజీ సభ్యులు కొనకళ్ళ నారాయణ చెరో వైపుఉండి 90 సంవత్సరాల పసుపురంగుతో తయారు చేయించిన కేకేను కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ం మంత్రి వసంత నాగేశ్వరరావు,గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ ,విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు ,మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు, కే డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ చలమలశెట్టి రమేష్ బాబు, పార్లమెంట్ మాజీ సభ్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు , లయన్స్ మాజీ గవర్నర్ వీరమాచినేని రామ బ్రహ్మం, సీనియర్ లయన్స్ నాయకులు మేడికొండ బుచ్చిబాపయ్య,ఉషా బాల పిక్చర్స్ అధినేత ఉషాబాల కృష్ణ,దెందులూరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గారపాటి రామ సీత, శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు,తెలుగు దేశం పార్టీ నాయకులు లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ, అట్లూరి శ్రీనివాస్ ,మూల్పూరు సాయి కల్యాణి , గుండపనేని ఉమా ప్రసాద్,వేములపల్లి శ్రీనివాసరావు, గార్లపాటి రాజేశ్వరరావు,చలసాని శ్రీనివాసరావు, కొమ్మా రెడ్డి రాజేష్,వేగిరెడ్డి పాపారావు,కలపాల శ్రీధర్,కలపాల నాని,దన్నే దుర్గారావు, చింతల వెంకట శివ అప్పారావు,నందిశీగ స్వామి,లింగం శ్రీధర్, కంభంపాటి హేమంత కోటేశ్వరరావు,రామకృష్ణ, కొల్లి బుజ్జి, విమానాశ్రయ అడ్వైజరీ కమిటీ సభ్యులు పొట్లూరి బసవారావు, నండూరి సత్య వేంకటేశ్వర శర్మ,బాపులపాడు ఎం డి ఓ, కంబాల జోగేస్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు కుటుంబ సభ్యులుపాల్గొన్నారు. జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా హనుమాన్ జంక్షన్ లోని ఆదిత్య ,ఆశాజ్యోతి లకు చెరో 50,000 వేల రూపాయలు విలువచేసే వస్తువులు ఆర్థిక సహాయం అందించారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆగిరిపల్లి మండల దేవాలయాల్లో భక్తుల సౌకర్యార్థం పటిష్ట ఏర్పాట్లు ను పరిశీలించిన నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ ఆగిరిపల్లి ఎస్ఐ



**నూజివీడు,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆగిరిపల్లి మండలం లోని పుణ్య క్షేత్రాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. నూజివీడు డీఎస్పీ శ్రీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ గారి సూచనలతో, నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. రామకృష్ణ గారు మరియు ఆగిరిపల్లి ఎస్ఐ శ్రీ శుభ శేఖర్ గారు మండలం లోని వివిధ దేవాలయాల కమిటీ సభ్యులతో సమీ సమావేశం నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తోపులాటలు జరగకుండా పటిష్టమైన క్యూలైన్ల ను ఏర్పాటు చేయాలని దేవాలయ కమిటీలకు సూచించారు. వృద్ధులు, మహిళలు మరియు చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగినన్ని నీడ సౌకర్యాలు, తాగునీటి వసతులు కల్పించాలని ఆదేశించారు.అసాంఘిక కార్యకలాపాలు జరగ కుండా ఆలయ ప్రాంగణాల్లో నిరంతర నిఘా ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలీస్ శాఖ మరియు దేవాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, భక్తులకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఇన్స్పెక్టర్ రామకృష్ణ గారు స్పష్టం చేశారు.వేడుకల సమయంలో ప్రజలు, భక్తులు పోలీసులకు మరియు దేవాలయ సిబ్బందికి సహకరించి, క్రమశిక్షణతో దర్శనం చేసుకోవాలని అధికారులు కోరారు.నిబంధనలు అతిక్రమించే వారిపై మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ పర్యవేక్షణలో ఆగిరిపల్లి పోలీస్ సిబ్బంది మరియు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యాదవ సమాజ అన్న సత్రం 2026 సం. క్యాలెండర్ ఆవిష్కరణ



**గిద్దలూరు,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం తరపున శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం శ్రీ యాదవ సమాజ అన్న సత్రం క్యాలెండర్ ఆవిష్కరణ మ త్సవమును శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం గిద్దలూరు నందు ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబిలిపోయిన వెంకటయ్య యాదవ్ అధ్యక్షతన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు జంగాల బాలయ్య యాదవ్, గిద్దలూరు దేవస్థానం వైస్ ప్రెసిడెంట్ చల్లా రమేష్ యాదవ్, దేవస్థానం గౌరవ సలహాదారు నంద్యాల శ్రీనివాసులు యాదవ్, ట్రెజరర్ దారం గురువయ్య యాదవ్, సెక్రటరీ యాలగాని వెంకటేశ్వర్లు యాదవ్, గిద్దలూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడిదం శ్రీనివాస్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ నంద్యాల పీరయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు పి గంగయ్య యాదవ్, మండల అధ్యక్షులు ఎన్ ఈశ్వరయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బొంతా శ్రీనివాస్ యాదవ్, గురు ప్రసాద్ యాదవ్, కొత్తకోట పోలయ్య యాదవ్, బండి గోపాల్ యాదవ్ మరియు నియోజకవర్గ యాదవ కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేశారు.



కోనసీమ తిరుమల శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నియమితులైన కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరై అభినందనలు తెలుపుతున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, బిసి ప్రముఖ నాయకులు అంగిరేకుల రామరాజు యాదవ్,యాదవ నాయకులు దుగ్గని సూర్య యాదవ్, యర్రాకుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు

–రావులపాలెం,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :

# విద్యాభివృద్ధికి రోటరీ గోల్డ్ సేవలు: డాక్టర్ గోపీనాథ్



**కాకినాడ,డిసెంబర్ 29 (వార్తాప్రభ) :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో అధిక ప్రాధాన్యతం కల్పించడం జరుగుతోందని క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అన్నారు గ్రామీణ ప్రాంతంలో ఉన్న పాఠశాలకు చేయూత ఇవ్వాలన్న సంకల్పంతో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు కరప గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ బ్యాక్వర్డ్ రెసిడెన్షియల్ పాఠశాలకు సుమారు 30 వేల రూపాయలు విలువచేసే కంప్యూటర్ మరియు ప్రింటర్లను క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ సొంత నిధులతో సమకూర్చగా వాటిని రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్ రావు చేతుల మీదుగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కెవి రామకృష్ణారావుకు రోటరీ క్లబ్ లో అందజేశారు ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ తన పాఠశాల అభివృద్ధికి రోటరీ గోల్డెన్ జూబ్లీ సహాయ సహకారాలు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ మరింతగా సదుపాయాలను కల్పించే బాధ్యత తమపై ఉందన్నారు వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్యను సుమారు 350కు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు రామకృష్ణ తెలిపారు రెండు పుట్ల భోజన సదుపాయాల్లో ప్రభుత్వం నిర్దేశించిన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందజేస్తున్నామని తెలిపారు ప్రస్తుతం టీవీ పాడైపోయిందని కొత్తది అందజేయాల్సిందిగా రామకృష్ణారావు విజ్ఞప్తి చేశారు జిల్లా కలెక్టర్ సహకారంతో విద్యార్థులకు వసతి సదుపాయాలను కల్పిస్తున్నామని ఇటీవల డైనింగ్ హాలు కూడా అందుబాటులోకి వచ్చిందన్నారు పి డి జి డాక్టర్ ఎస్ వి ఎస్ రావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహణలో డాక్టర్ గోపీనాథ్ తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమని కొనియాడారు విద్యాభివృద్ధికి ఇప్పటికే హ్యాపీ స్కూల్స్ పేరిట పిఆర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అంతేకాకుండా విద్యార్థినులకు అవసరమైన ప్రత్యేక సైకిల్ స్టాండ్ షెడ్ నిర్మాణానికి కూడా డాక్టర్ గోపీనాథ్ ముందుకు రావడం పట్ల ప్రశంసించారు కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా కోశాధికారి ఉదయ్ చక్రవర్తి తోపాటు పలువురు పాల్గొన్నారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188